

ప్రథమ వర్ధంతి

ప్రజ సేవయో పరమవదిగా భావించిన రైతు బాంధవులు మహామనిషి శ్రీ వేముల సురేంధర్‌రెడ్డి గారు దైవ సన్నిధికి చేరిసంవత్సరం గడిచినను వారి మధురస్మృతులు మా మదిలో సదాపదిలం.. మీ ఆశయ సాధనకు ఎల్లవేళల కృషి చేస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాము.

వర్ధంతి : ఈ రోజున మా స్వగృహం వేల్పూర్‌లో జరుపబడును.

శోకతప్త హృదయాలతో...

భార్య : వేముల మంజుల

వేముల ప్రశాంత్‌రెడ్డి - వేముల నీరజ

B.E. Civil,

MLA బాల్కొండ, మిషన్ భగీరథ వైస్ చైర్మన్,

వేముల రాధిక రెడ్డి - విష్ణువర్ధన్ రెడ్డి

వేముల అజయ్ రెడ్డి - వేముల అపర్ణ

మనుమళ్ళు & మనుమరాళ్ళు

స్వర్గీయ వేముల సురేంధర్‌రెడ్డి గారు


టీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు,

Ex NSF చైర్మన్

జననం: 08-12-1942, మరణం: 27-08-2016

ఆంధ్రజ్యోతి

www.andhrajyothy.com



నిజామాబాద్

20

గురువారం 17 ఆగస్టు 2017



జిల్లా వ్యవసాయ మార్కెట్‌యార్డ్ అక్రమార్కులకు నిలయంగా మారింది. ధరల నిర్ణయంలో సూపర్‌వైజర్ల చేతివాటం.. కమీషన్ ఏజెంట్ల హవా కొనసాగడంతో అన్నదాతలు నిలువునా మోసపోతున్నారు. తెలంగాణాలోనే అతి పెద్ద వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌గా గత 60ఏళ్లుగా నిజామాబాద్‌కు మంచి పేరుంది. ఈ మార్కెట్‌కు సరుకులు తరలిస్తే తమకు గిట్టుబాటు ధర వస్తుందని రైతులు నమ్ముతారు. జిల్లాతో పాటు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన రైతులు ఇక్కడికే వస్తారు. మహారాష్ట్రలోని సాంగ్లీ పసుపు మార్కెట్ తర్వాత నిజామాబాద్ మార్కెట్‌కే పేరుంది. దీంతో ఆయా జిల్లాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పసుపును ఈ మార్కెట్‌కు తీసుకువస్తారు. కాగా గత కొన్నేళ్లుగా వ్యాపారులు సైతం రైతులకు ఎప్పుడు టోకరా వేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో మార్కెట్‌యార్డుపై రైతులకు ఉన్న నమ్మకం క్రమంగా సన్నగిల్లుతోంది.

మార్కెట్‌లో.. మాయాజాలం!

7



- అక్రమార్కులకు నిలయంగా మారిన వ్యవసాయ మార్కెట్‌యార్డు
- కమీషన్ ఏజెంట్లు.. సూపర్‌వైజర్ల చేతివాటం
- నిలువునా మోసపోతున్న అన్నదాతలు
- రైతులకు టోకరా వేస్తున్న వ్యాపారులు

అయ్యో.. శ్రీరామ!

ఎడారిని తలపిస్తున్న ఎస్సారెస్పీ

- ప్రాజెక్టులోకి రాని వరదనీరు
- ఆయకట్టు రైతుల్లో మొదలైన ఆందోళన
- ఖరీఫ్ మొదలై రెండున్నర నెలలు గడుస్తున్నా వరిసాగు మొదలుపెట్టని వైనం..
- ఆరుతడి పంటలకైనా నీరు విడుదల చేయాలని అన్నదాతల వేడుకోలు

ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని అయిన ఎస్సారెస్పీ ఎడారిని తలపిస్తోంది. వర్షాకాలం మొదలై రెండున్నర నెలలు గడిచినా.. ఇప్పటికీ ఎస్సారెస్పీకి చుక్కనీరు రాకపోవడంతో ప్రాజెక్టులో నీటి మట్టం పెరగలేదు. బాబ్లీగేట్లు ఎత్తి నెలన్నర రోజులు దాటినా ఫలితం లేదు. ఎగువన మహారాష్ట్రలో వర్షాలు లేక గోదావరి ఎడారిలా మారుతోంది. దీంతో ఆయకట్టు రైతుల్లో ఆందోళన మొదలైంది. రైతులు ఇప్పటి వరకు వరిసాగును మొదలుపెట్టలేదు. కనీసం ఆరుతడి పంటలకైనా నీరు విడుదల చేయాలని అన్నదాతలు కోరుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 90 టీఎంసీల సామర్థ్యం కాగా.. ప్రస్తుతం ప్రాజెక్టులో 9.287 టీఎంసీల నీరు మాత్రమే ఉంది.

7 లో



వినాయక.. ముస్తాబిక!



- మొదలైన గణపయ్య ప్రతిమల కొనుగోళ్లు
- 10రోజుల ముందుగానే సందడి షురూ..
- ముస్తాబవుతున్న మండపాలు
- మట్టిగణపతులపై పెరిగిన ఆసక్తి

వివరాలు సెంటర్ స్ప్రెడ్‌లో..

కలెక్టర్ బదిలీ



- హైదరాబాద్‌కు బదిలీ అయిన యోగితారాణా
- ఇన్‌చార్జి కలెక్టర్‌గా జేసీ రవీందర్‌రెడ్డి
- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

7

[ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ]

రోడ్డు ప్రమాదాల నివారణకు
ఆక్సిడెంట్ రిజల్యూషన్ బృందం

● జీ.ఆర్.రాజు, ఎంవీఐ, బోధన్



రోడ్డు ప్రమాదాల నివారణ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని బోధన్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ జీ.ఆర్. రాజు తెలిపారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి, తిరిగి ఆ ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందుకుగానూ ఆక్సిడెంట్ రిజల్యూషన్ బృందాన్ని ఏర్పాటుచేసినట్లు 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి: బోధన్ ఆర్టీవో పరిధిలోకి ఎన్ని మండలాలు వస్తాయి? వినియోగదారులకు ఎలాంటి సేవలందిస్తున్నారు?

ఎంవీఐ: జిల్లా విభజనకు ముందు బోధన్ ఆర్టీవో పరిధిలోకి మొత్తం 14 మండలాలు వచ్చేవి. జిల్లా విభజన అనంతరం కేవలం ఆరు మండలాలు మాత్రమే మా పరిధిలోకి వస్తున్నాయి. కోటగిరి, వర్ని, రుద్రూరు, బోధన్, ఎడపల్లి, రెంజల్ మండలాల వాహనదారులకు ఇబ్బందులు లేకుండా సేవలందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రోడ్డు ప్రమాదాల నివారణకు మీ శాఖ తరపున ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంవీఐ: రోడ్డు ప్రమాదాల నివారణ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి, తిరిగి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకుగానూ కలెక్టర్ ఆదేశానుసారం ఆక్సిడెంట్ రిజల్యూషన్ బృందాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. ఈ బృందంలో పోలీసు సీఐ, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్, ఎంవీఐలు ప్రధాన పాత్ర పోషిస్తారు.

ఆంధ్రజ్యోతి: ప్రమాదాల నివారణకు ఆక్సిడెంట్ రిజల్యూషన్ బృందం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది?

ఎంవీఐ: ప్రధాన రహదారుల వెంట అధికంగా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాన్ని గుర్తించి, అక్కడ ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేయడంతోపాటు స్థానిక ఎంపీపీ, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మరోమారు అదే ప్రదేశంలో ప్రమాదాలు జరుగకుండా ఆక్సిడెంట్ రిజల్యూషన్ బృందం పనిచేస్తుంది. అలాగే స్థానిక ప్రజలకు ప్రమాద ప్రాంతాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: వాహనదారులకు ఎలాంటి సలహాలు, సూచనలు ఇస్తున్నారు? ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు?

ఎంవీఐ: వాహనదారులకు డ్రైవింగ్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్‌ను ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించడం జరుగుతుంది. వాటితోపాటు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారే వాహనాలను నడపాలి. నిబంధనలకు విరుద్ధంగా డ్రైవింగ్ చేసేవారిపై చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: ఆర్టీవో కార్యాలయ పని సమయాలు ఏమిటి? సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా?

ఎంవీఐ: ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వాహనదారులకు సేవలందించడం జరుగుతుంది. అనంతరం కార్యాలయానికి సంబంధించిన పనులు చేయడం జరుగుతుంది. వాహనదారులు కార్యాలయ పనివేళల్లో సేవలను వినియోగించుకోవాలి.

- బోధన్ టౌన్

అభాసుపాలవుతున్న 'మిషన్ కాకతీయ'

● నీరుగారుస్తున్న అధికారులు, కాంట్రాక్టర్లు ● ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు ● కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా

ఆంధ్రజ్యోతి ఫోకస్



గర్గుల్‌లో నాసిరకంగా నిర్మించిన తూము

కామారెడ్డి రూరల్ : కాకతీయులు నిర్మించిన చెరువుల్లో పూడిక నిండిపోయిందని, కట్టలు, తూములు శిథిలావస్థకు చేరాయని భావించిన ప్రభుత్వం వీటిని పునరుద్ధరించాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన మిషన్ కాకతీయ పథకానికి తూట్లు పడుతున్నాయి. పథకం పక్కదారి పడుతోంది. సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మిషన్ కాకతీయ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లోని చెరువులు, కుంటలకు నిధులు మంజూరుచేసి, వాటిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. కాకతీయుల కాలంలో గ్రామాల్లో చెరువులు, కుంటలు నిర్మితమయ్యాయనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకానికి మిషన్ కాకతీయ అని నామకరణం చేసింది. సీఎం కేసీఆర్ ఈ పథకంలో గత ఎన్నో సంవత్సరాల నుంచి చెరువులు, కుంటల్లో కూరుకుపోయిన మట్టిని పూర్తిగా తీసి, ఆ మట్టిని రైతుల పొలాలకు తరలించాలని సంకల్పించారు. ఈ పథకంలోనే చెరువు కట్టలు, తూములు, అలుగులకు మరమ్మతులు నిర్వహించి చెరువును అన్ని విధాలుగా బలోపేతం చేయాలని సంకల్పించారు.

పక్కదారి పడుతున్న పథకం

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాల్సిన కొంతమంది అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే సొమ్ముకు ఆశపడి పథకాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. కోట్లాది రూపాయలతో చేపడుతున్న చెరువుల పునరుద్ధరణ పనులు ఆదిలోనే అభాసుపాలవుతున్నాయనే ఆరోపణలున్నాయి. జిల్లాలో మొదటి, రెండో విడతలో వందల చెరువులకు కోట్లాది రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరుచేసింది. మొదటి విడతలో మిషన్ కాకతీయలో మంజూరైన నిధులతో ఇంకా పూర్తిస్థాయిలో పనులు కాలేదు. రెండో విడతలో సైతం చెరువులు, కుంటలకు ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను మంజూరుచేసింది. కానీ రెండో విడతలో మంజూరైన పనులు సైతం ఇంత వరకు పూర్తికాలేదు. ఈ పనులు పూర్తికాకముందే ప్రభుత్వం తాజాగా మూడో సంవత్సరం ముచ్చటగా మూడో విడత నిధులు మంజూరు చేసింది. అంతేగాకుండా రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారుల మధ్య సమన్వయ లోపంతో సైతం చెరువుల శిఖం భూములను గుర్తించకుండానే పనులను ముగిస్తున్నారు. దీంతో శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయి. కబ్జాకు గురైన భూములను గుర్తించి చెరువు చుట్టూ కందకాలు తవ్వించాలనే లక్ష్యాన్ని సైతం అధికారులు విస్మరిస్తున్నారు. కానీ మిషన్ కాకతీయలో మంజూరైన చాలా చెరువులు, కుంటల్లో మట్టి లేదు. చెరువులోమట్టిని తవ్వామా అంటే తవ్వామన్న రీతిలో పనులు పూర్తిచేస్తూ ముందుకు సాగుతున్నారు. ఒక పద్ధతి ప్రకారం చెరువులోని మట్టిని తొలగించడం లేదు. చెరువులో ఎక్కడబడితే అక్కడ మట్టిని తవ్వుతూ, గుంతలు గుంతలుగా మారుస్తున్నారు. సదరు కాంట్రాక్టర్లు ఇష్టా రీతిన పనులు నిర్వహిస్తూ పెద్దఎత్తున ఆమ్యామ్యాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఒక్కో చెరువుకు ప్రభుత్వం రూ.20 లక్షల నుంచి రూ.కోటి వరకు నిధులను మంజూరుచేసింది. కానీ సదరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా మిషన్ కాకతీయ పనులు నాణ్యతగా జరగడం లేదు.

పథకం లక్ష్యం...

మిషన్ కాకతీయలో చెరువులకు, కుంటలకు మరమ్మతులు నిర్వహిస్తే ఎన్నో ప్రయోజనాలు కలగాలని ప్రభుత్వం సంకల్పించింది. మిషన్ కాకతీయ నిధులతో చెరువు లోతు పెరిగితే భూగర్భ జలాలు పెరుగుతాయని ప్రభుత్వం భావించింది. భూగర్భ జలాల పెరుగుదలే కాకుండా చెరువు కింద భూములకు సాగునీరందించాలని సంకల్పించింది. చెరువులో నీళ్లు నిలిస్తే స్థానిక గంగపుత్రలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశించింది. ఇదేకాకుండా కట్టను బలోపేతం చేసి, దానిపైన ఈతవనాలు పెంచినట్లయితే గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావించింది. గత ఎన్నో సంవత్సరాల కిందట నిర్మించిన తూములు, అలుగులు శిథిల దశకు చేరడంతో వాటికి మరమ్మతులు నిర్వహిస్తే చెరువుల్లోని నీళ్లు వృథాగా పోకుండా కాపాడుకోవచ్చునని, కట్టలు వెడల్పు చేసి బలోపేతం చేసినట్లయితే గతంలో కంటే నీళ్లు ఎక్కువగా నిలిచే అవకాశముంటుందని ఈ పథకాన్ని రూపొందించింది.

నామమాత్రంగానే పనులు...

ప్రభుత్వం ఒక్కో మండలంలో మొదటి విడతలో 10 నుంచి 15, రెండో విడతలో సుమారు 20 వరకు, మూడో విడతలో 5 నుంచి 10 చెరువులు, కుంటలకు నిధులు మంజూరుచేసింది. అయితే మొదటి విడతలోని పనులు కూడా ఇప్పటివరకు కొన్నిచోట్ల పూర్తికాలేదంటే కాంట్రాక్టర్లు, అధికారుల అలసత్వానికి నిదర్శనంగా చెప్పొచ్చు. కొన్నిచోట్ల పూర్తయినప్పటికీ ఆ పనులు నాణ్యతగా జరగలేదు. మూడో విడతలో మంజూరైన చెరువులు, కుంటల పనులు ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో ప్రారంభం కాలేదు. పనులు ప్రారంభించాలని ఒత్తిడి చేస్తే, హడావిడిగా పనులు పూర్తిచేసి కాంట్రాక్టర్లు చేతులు దులుపుకునే అవకాశముంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతిష్ఠాత్మకమైన పథకాన్ని ప్రారంభిస్తే అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల కక్కుర్తి కారణంగా మిషన్ కాకతీయ పనులకు గండి పడుతోంది. పనులు ఎక్కడ నాణ్యతగా జరుగకున్నా ఎంబీ రికార్డులు చేయడం నిలిపివేయిస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి పదే పదే హెచ్చరించినా ఫలితం లేకుండా పోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నాయకులే కాంట్రాక్టర్లుగా...

కొందరు నాయకులే కాంట్రాక్టర్లుగా మారి పనులను పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలున్నాయి. అధికారులు సైతం సదరు కాంట్రాక్టర్లకు పూర్తిస్థాయిలో మద్ధతునిస్తూ, పనులు ఎలా చేసినా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కాంట్రాక్టర్లు వర్షాకాలం ప్రారంభమయ్యే ముందు పనులు మొదలుపెడుతూ చేశామా అంటే చేశామనే రీతిలో చేపడుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. చెరువు కట్టను బలోపేతం చేసే సమయంలో ఖచ్చితంగా నీళ్లు చల్లుతూ రోలర్‌తో తొక్కించాల్సివుండగా, సదరు కాంట్రాక్టర్లు ఆ నిబంధనలను పట్టించుకోకుండానే చెరువు కట్టపై మొరాన్ని పోసి చేతులు దులుపుకుంటున్నారు. తూములు, అలుగులకు నాణ్యమైన ఇసుకతో మరమ్మతులు నిర్వహించాల్సివుండగా, నాసిరకం ఇసుకతోనే పనులు నిర్వహిస్తున్నారు. క్యూరింగ్ సైతం అంతంత మాత్రంగానే నిర్వహిస్తున్నారు. ఈ పనులు ఎంతవరకు మన్నికగా ఉంటాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు మిషన్ కాకతీయ కోసం మంజూరుచేసినా అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో పనులు నామమాత్రంగా సాగుతు న్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ కాకతీయ పనులు పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బాసర సమాచారం

అక్షరశ్రీకారపూజ: ఆలయంలోని రెండు మండపాల్లో ఈ పూజలు నిర్వహిస్తారు. రూ.100 టికెట్టు వారికి ఆలయం వెలుపలున్న మండపం, రూ.1000 టికెట్టువారికి ప్రధానాలయం ముందుభాగంలో పూజలు జరుగుతాయి. ఉదయం ఆరున్నర నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ప్రతిరోజూ పూజలు జరుగుతాయి.

అభిషేకపూజ: ఉదయం నాలుగున్నర నుంచి ఆరు గంటల వరకు జరుగును. రూ.200 టికెట్టుతో ఇద్దరికి అనుమతిస్తారు.

సాధారణ దర్శనం: ఉదయం ఏడునుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు అమ్మవారిని దర్శించుకోవచ్చు.

కుంకుమార్చన: రూ.150 టికెట్టుతో ఆలయ ప్రాంగణంలోని మండపంలో ఈ పూజ నిర్వహించుకోవచ్చు. ప్రతిరోజూ ఉదయం ఎనిమిది నుంచి పది గంటల వరకు జరుపుతారు. విద్యార్థులు ఎక్కువగా ఈ పూజ నిర్వహిస్తారు.

ఇతర పూజలు: ప్రతి శుక్రవారం మాత్రమే సువర్ణ పుష్పార్చన (రూ.1116/-, సమయం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు)

పల్లకి సేవ: రాత్రి అమ్మవారి హారతి అనంతరం

ఆధ్యాత్మికం

వాల్మీకి మహర్షి సజీవ సమాధైన స్థలం బినోల



బినోల గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలోనున్న గోదావరి నదిలో వాల్మీకి మహర్షి ప్రతిరోజూ స్నానమాచరించి, గ్రామంలోనున్న ఆశ్రమంలో ఆయన అనుష్టానం చేసుకునేవారని పూర్వీకులు చెబుతున్నారు. ఈ ఆశ్రమంలో ఇప్పటికీ దివ్యమైన శివలింగం, నందీశ్వరుడు ఉన్నారు. వాల్మీకి మహర్షి ఇక్కడే జీవసమాధి పొందారని, ఆయన పేరుతోనే ఏర్పడిన ఈ గ్రామంలో ప్రతి కార్యక్రమం ప్రారంభంలో వాల్మీకి ఆశ్రమం, సమాధి వద్ద ధ్వజారోహణ కార్యక్రమం పూర్వకాలం నుంచి నిర్వహిస్తున్నారు.

- నవీపేట

లీడర్ వాయిస్

నిరుద్యోగ జీవనభృతిని వెంటనే ప్రకటించాలి

● పంపరి నవీన్‌కుమార్, టీజీవీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి..



రాష్ట్రంలో ఎంతోమంది నిరుద్యోగులు ఉపాధి లేక ఇబ్బందిపడుతున్నారు. ఎంత చదువుకున్నా ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నిరుద్యోగభృతిని వెంటనే ప్రకటించాలి. ఇంటికో ఉద్యోగమిస్తానన్న కేసీఆర్ వెంటనే ఉద్యోగాలనిచ్చి నిరుద్యోగులకు ఉపాధిమార్గం చూపాలి. అలాగే టీయూ అభివృద్ధికి వందకోట్లు కేటాయిస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పటివరకు నిధులు కేటాయించకపోవడం విచారకరం. వెంటనే టీయూ అభివృద్ధికి నిధులు కేటాయించాలి. కేజీ టూ పీజీ ఉచిత విద్యను వెంటనే అమలుచేయాలి. విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం ప్రభుత్వానికి తగదు.

- బోధన్ టౌన్

శిథిలావస్థలో ముదక్‌పల్లి పాఠశాల

- భయాందోళనలో విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



ముదక్‌పల్లి పాఠశాల పైకప్పు పెచ్చులూడి చువ్వలు కనిపిస్తున్న దృశ్యం

మోపాల్: విద్యారంగ అభివృద్ధికి ఏటా కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు క్షేత్ర స్థాయిలో పరిస్థితికి పొంతన ఉండటం లేదు. మారుమూల ప్రాంతాల్లో శిథిలావస్తకు చేరిన ప్రాథమిక పాఠశాలలే ఇందుకు నిదర్శనం. పైకప్పు పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటపడినా పట్టించుకునే నాథుడే లేదు. దీంతో పైకప్పు ఎప్పుడు కూలుతుందోనని భయపడుతూనే విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ చదువులను వెళ్లదీస్తున్నారు. ఇది మండలంలోని ముదక్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దుస్థితి. ఈ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యా బోధన జరుగుతోంది. తగిన సంఖ్యలో విద్యార్థులు ఉన్నా అధికారులు ఈ పాఠశాలపై దృష్టి పెట్టడంలేదు. దీంతో పాఠశాల అభివృద్ధి సంగతి దేవుడెరుగు, కనీసం మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదు. దీంతో పాఠశాలకు పిల్లలను పంపాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారు. వర్షాకాలంలో తరగతి గదుల్లో పైకప్పు నుంచి నీళ్ల కారుతున్నా పాలకులకు పట్టింపు లేకపోతోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. దీనిపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో గడపగడపకూ మొక్కే నేతలు గెలిచిన తర్వాత ముఖం చాటేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం స్థానంలో కొత్తగా భవనం నిర్మించాలని, ఈ విషయంలో ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని వారు వేడుకుంటున్నారు.

> పైకప్పు పెచ్చులూడి మీద పడటంతో విద్యార్థులు గాయపడ్డారు. అయినా పాలకుల్లో చలనం రాలేదు.

అధికారుల దృష్టికి తెచ్చాం..

సాయిరెడ్డి, సర్పంచ్



పాఠశాల శిథిలావస్థకు చేరిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. గతంలో భవనం పైకప్పు పెచ్చులు ఊడి పడటంతో విద్యార్థులు గాయపడ్డారు. దీనిపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి నూతన పాఠశాల భవనానికి నిధులు మంజూరు చేయాలి.

ప్రిన్సిపాల్‌పై దౌర్జన్యం ఘటనలో 15 మందిపై కేసు

నందిపేట: మండలంలోని అయిలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ మాకునుద్దిన్‌పై దౌర్జన్యం చేసిన 15 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎమిరెడ్డి జాన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ యాకునుద్దిన్ కాళ్లకు ఉన్న షూ ఇప్పకుండా జాతీయ జెండాను ఆవిష్కరించారన్న ఆగ్రహంతో స్థానిక యువకులు ఆయనను రోడ్డుపైకి తీసుకువచ్చి నిలదీశారు. అంతే కాకుండా బహిరంగ క్షమాపణ చెప్పాలని, ప్రిన్సిపాల్ డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీనిపై ప్రిన్సిపాల్ మహ్మద్ యాకునుద్దిన్ బుధవారం నందిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన పిర్యాదు మేరకు మేకల ప్రవీణ్, సిద్దాపురం గోపి, సిద్దాపురం ప్రవీణ్, మచ్చర్ల నితీష్, శకినం ప్రశాంత్‌తో పాటు 15 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జాన్‌రెడ్డి విలేకరులకు తెలిపారు.

తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన హాస్టళ్లు


- తెరుచుకున్న మెస్‌లు
- బకాయిలు చెల్లించాలంటూ విద్యార్థులకు ఆదేశాలు
- రూ.2 కోట్లకు చేరిన మెస్ బకాయిలు
- నాన్ బోర్డర్సు ప్రవేశంపై నిషేధం

డిచ్‌పల్లి: తెలంగాణ విశ్వవిద్యాలయంలో విద్యార్థినీవిద్యార్థుల వసతి గృహాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మెస్‌లు కూడా ప్రారంభ మయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో మొదలైన సంస్కరణల్లో భాగంగా.. రెండో సంవత్సరంలోకి అడుగిడుతున్న పాత విద్యార్థులు హాస్టల్ బిల్లులు చెల్లిస్తేనే మెస్ వసతి కల్పించబడుతుందని హాస్టల్ చీఫ్ వార్డెన్ సాయిలు తెలిపారు. మొదటి సంవత్సరం అడ్మిషన్ తీసుకొని, డిపాజిట్ చెల్లించిన విద్యార్థులకు, అలగే మెస్ బకాయిలు చెల్లించిన పాత విద్యార్థులకు వెంటనే రూం అలాట్‌మెంట్ చేసి మెస్ వసతి కల్పించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయంలో మెస్ బకాయిలు రూ.2 కోట్ల వరకు ఉన్నాయని, హాస్టల్ నిర్వహణ కష్టతరంగా మారిందన్నారు. విద్యార్థులు బకాయిలు చెల్లించి సహకరించాలన్నారు. హాస్టల్ నిర్వహణను పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామన్నారు. నాన్ బోర్డర్స్‌కు హాస్టళ్లలోకి అనుమతిలేదన్నారు. నాన్ బోర్డర్స్ పట్ల కఠినంగా ఉంటామన్నారు. హాస్టల్ ప్రాంగణాలను శుభ్రం చేయించి మెస్ వసతులను తనిఖీ చేసినట్లు వార్డెన్ సాయిలు తెలిపారు.

రాకాసిపేటలో బాలికపై అత్యాచారం.. నిందితుడి అరెస్టు

బోధన్: పట్టణం రాకాసిపేటలో మంగళవారం 16 ఏళ్ల బాలికపై విశాల్ అనే యువకుడు అత్యాచారం చేశాడు. సీఐ సురేందర్‌రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడారు. బాలిక తన ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గుర్తించి విశాల్ ఇంట్లోకి చొరబడి ఈ దారుణానికి ఒడిగట్టాడని సీఐ తెలిపారు. బాధితురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. విశాల్‌తో పాటు మరికొంతమందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. బాలికను వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

●●● ప్రాజెక్టుల సమాచారం ●●●



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.00	90.31	9.287	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.10	17.5	1.310	0	0

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,700
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,300
వెండి	10 గ్రాములకు	రూ. 410

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : లై - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : నక్షత్రం - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతమ్‌నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - జయ జానకి నాయక - 10.40, 04.30, 7.20.
నేనే రాజు నేనే మంత్రి -1.30, 10.30.
స్క్రీన్ 2 - నేనే రాజు నేనే మంత్రి - 10.40, 07.25
జయ జానకి నాయక - 01.35.
ఫిదా - 04.30, 10.25.
స్క్రీన్ 3 - లై - 10.45, 1.25, 4.20, 7.20, 10.20.

- నిజామాబాద్ అర్బన్

మునిపల్లిలో భారీ చోరీ

- లక్ష నగదు, ఆభరణాల అపహరణ

జక్రాన్‌పల్లి: మండలంలోని ముని పల్లి గ్రామంలో బుధవారం పట్టపగ లే భారీ చోరీ జరిగింది. ఎస్సై శ్రీధర్ గౌడ్ తెలిపిన కథనం ప్రకారం.. మునిపల్లికి చెందిన టంకశాల సాయిరెడ్డి కుటుంబ సభ్యులు ఇంటికి తాళాలు వేసి బంధువుల పెళ్లికి వెళ్లారు. గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న లక్ష రూపాయల నగదు, మూడున్నర తులాల బంగారం, ఆరు తులాల వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. సాయిరెడ్డి మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చేసరికి చోరీ జరిగిన విషయం బయటపడింది. బాధితుడి ఫిర్యాదు మేరకు డిచ్‌పల్లి సీఐ తిరుపతి, ఎస్సై శ్రీధర్‌గౌడ్‌లు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు సేకరించారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు జిల్లా జట్టు ఎంపిక


రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు

బాల్కొండ: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో పాల్గొనేందుకు పురుషుల జట్టు వర్ని మండలంలో, మహిళల జట్టును బాల్కొండలో 8 నుంచి 16 వరకు జరిగిన సన్నద్ద శిక్షణ క్యాంపులో ఎంపిక చేశారు. బాల్కొండలో ముగింపు శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఖోఖో సంఘం ఉపాధ్యాక్షుడు టి. విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ గత 4 ఏళ్లుగా జిల్లా ఖోఖో క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పాల్గొని జాతీయ స్థాయిలో రాణించారని తెలిపారు. జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన ఫెడరేషన్ కప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు శ్రీనివాస్, నందులాల్ కాంస్య పతాకం సాధించారని గుర్తు చేశారు. ఈ సారి 18 నుంచి 20 వరకు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగే 51వ రాష్ట్ర స్థాయిలో పాల్గొనే జిల్లా జట్టు విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, గంగారెడ్డి, శ్యామ్, ప్రేమ్, నరేందర్, రాజేంధర్, సురేంధర్, రాజేష్, నరేష్, రమణ, సురేష్ వ్యాయామ ఉపాధ్యాయులు స్రవంతి, మధు, శ్రీకాంత్ శిక్షకులుగా వ్యవహరించారు.

రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు వీరే..

ఇ. కీర్తి (గుత్ప), కె. సవిత (గుత్ప), ఎస్. సంధ్య, కె. సరస్వతి(కస్తూర్బా బాల్కొండ), ఎ. అఖిల (ఆదర్శ కళాశాల, నందిపేట్), బి. శిరీష, కె. స్రో తి (బాల్కొండ కళాశాల), ఆర్. మేఘన, శ్యామల (కామారెడ్డి), శ్రీదేవి (మ్యాట్రిక్స్, వర్ని), సారిక (పచ్చలనడ్కుడ), కె. రాణి (టీఎస్. ఆర్డబ్యూఎస్ ఎస్సారెస్పీ) స్టాండ్ బైగా ఎస్. మమత (కాకతీయ కళాశాల, నిజామాబాద్), ఎస్. కిరణ్మయి (వివేకనంద, మునిపల్లి) జిల్లా జట్టుకు ఎంపిక అయ్యారు.

CLASSIFIEDS

ఆర్యవైశ్య పెళ్ళి సంబంధాలు

★ వైశ్య వధూవరుల పరిచయ వేదిక తేది: 27-8-17 డాక్టర్స్,ఇంజనీర్స్,ఉద్యోగ,వ్యాపారస్తులకు ఎలాంటి కమీషన్ లేకుండా ఒకే రిజిస్ట్రేషన్ ఫీజుతో ప్రతినెల ఉటుంది. సుమంగళి సేవా సంస్థ NZB సెల్: 9246913222 AJZ-000

LOANS

★ DHILLON HERE PURCHASE PVT. LTD. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు. బ్యాంక్ రిజక్ట్ చేసిన / సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. Ph: 7087000606 AJH-281

సినిమా ఆఫర్!

★ 10-55 సం.లలోపు కొత్తవారికి శుభవార్త! మా నూతన చిత్రం ద్వారా నటీనటులు, అసిస్టెంట్ డైరెక్టర్లు, జూనియర్ రైటర్లుగా ఖచ్చితమైన సినీఛాన్స్‌తో వెండితెరకు పరిచయంకండి. తెలుగు సినీ హెల్ప్‌లైన్ (హైదరాబాద్) 8374122369. వాట్సాప్: 7981007391. AJV-394580

CHANGE OF NAME

★ I ,TAMMALI DEVENDER R/O.H.NO : 1-1-39/9/B, TEACHERS COLONY, BANSWADA, KAMAREDDY, T.S. CHANGE MY SURNAME AS " TEKMAL DEVENDER S/O TEKMAL DURGAIAH" AJZ-000

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

ప్రతి రోజు... క్లాసిఫైడ్స్

-:సంప్రదించవల్సిన నెంబర్లు:-
నిజామాబాద్:99484 06282, 81256 03969
ఆర్మూర్:99854 11040, బోధన్:99517 56143

ఆంధ్రజ్యోతి
4
ఆర్మూర్
నిజామాబాద్ । గురువారం 17 ఆగస్టు 2017
ఆర్మూర్ । నందిపేట । మాక్లూర్

హలో..హలో.. ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

మహిళా సంఘ భవనానికి మోక్షమెప్పుడో?

జర దేఖో!!



అసంపూర్తిగా నిలిచిపోయిన మహిళ సంఘ భవనం



శిలాఫలకం

- ఫిల్లర్లకే పరిమితమైన మహిళా సంఘ భవనం
- భవన నిర్మాణానికి శంకు స్థాపన చేసినా.. మంజూరు కాని నిధులు
- ఇబ్బందుల్లో మహిళా సంఘ సభ్యులు

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణంలోని హుస్నాబాద్ కాలనీలో నిర్మించనున్న మహిళాసంఘ భవనానికి మోక్షం లభించడం లేదు. అన్ని మండల కేంద్రాలలో మహిళా సంఘ భవనాలు ఏర్పడి ఏళ్లు గడుస్నున్నా పట్టణ మహిళా సంఘ భవనా నిర్మాణానికి నిధులు లేక అర్ధాంతంగా నిలిచిపోయింది. 24-08-2015లో ఎంపీ కవిత భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినప్పటికి భవన నిర్మాణం పూర్థి స్థాయిలో నిర్మాణం కాలేదు. గత కాంగ్రెస్ హయాంలో భవన నిర్మాణానికి 25లక్షల మంజూరు అయినప్పటికి కంట్రాక్టర్ ముందుకు రాలేకపోవడంతో నిర్మించలేక పోయారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భవన నిర్మాణ విషయమై ఎంపీ కవిత దృష్టికి తీసుకెల్లడంతో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ప్రస్తుతం నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికి పూర్తి స్థాయిలో నిధులు మంజూరు కాక పోవడంతో ఫిల్లేర్లకే పరిమితమయ్యాయి. పట్టణ మహిళా సమాఖ్య సభ్యులకు భవనం లేక మున్సిపల్ కార్యాలయంలోనే సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఐకేపీ సిబ్బంది సైతం మున్సిపల్ కార్యాలయంలోనే విధులు నిర్వహిస్తున్నారు. సమావేశం నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నామని మహిళ సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్లుగా మహిళసంఘ భవనం లేక ఇబ్బందులు పడుతున్నామని నిర్మాణ పనులు ప్రారంభించడంతో సంతృప్తి చెందినప్పటికి అర్ధాంతంగా పనులు నిలిచిపోయాయని వెంటనే అధికారులు స్పందించి భవన నిర్మాణం పూర్తి చేయించాలని మహిళ సంఘం సభ్యులు కోరుతున్నారు.

త్వరలో భవన నిర్మాణం పూర్తి చేస్తాం..



పూర్తి స్థాయిలో నిధులు రాక భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. 5లక్షల నిధులు మాత్రమే నిధులు మంజూరు అయ్యాయి. కలెక్టర్‌కు దరఖాస్తు పెట్టాం. త్వరలో నిధులు మంజూరు చేస్తారు. నిధులు మంజూరు అయిన వెంటనే భవన నిర్మాణ పనులు కొనసాగుతాయి.

- శైలజ,మున్సిపాల్ కమిషనర్, ఆర్మూర్

ఆర్టీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణం లోనిఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ ఉద్యోగులు గరువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. ఆర్టీసీ డీఎం టీఆర్సీ మూర్తి సిబ్బందితో కలిసి పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలను తొలగించి పరిసరాను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతీ ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ జీజీరామ్, డీవీఎస్ చక్రవర్తి, కేఎన్‌గౌడ్, బాల్‌రెడ్డి, గ్యారేజీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్‌లు , కార్మికులు పాల్గొన్నారు.



పిచ్చి మొక్కలు తొలగిస్తున్న ఆర్టీసీ డీఎం సిబ్బంది

ఇంటర్వ్యూ

అర్హులందరికీ అందరికి పింఛన్లు అందజేస్తాం



విజయ్‌సింగ్, మున్సిపల్ క్లర్క్

ఆంధ్రజ్యోతి: ఇప్పటి వరకు ఎందరికి పించన్‌లు మంజూరయ్యాయి.?

క్లర్క్: ఇప్పటి వరకు ఆరువెయ్యిల ఏడువందల ముప్పైఎనిమిది మంది పించన్‌లు లబ్ధి పొందుతున్నారు.

ఆంధ్రజ్యోతి: ఆసరా పింఛన్లు ఎందరూ లబ్దిపోందుతున్నారు.?

క్లర్క్:ఆసరా పించనులు 3825 మంది, జీవనభృతి 2437మంది లబ్ధి పొందుతున్నారు.

ఆంధ్రజ్యోతి:పట్టణంలో ఏయే పెన్షల్‌లలోఎంతమంది లబ్ధి పొందుతున్నారు?

క్లర్క్: వృద్ధాప్య 1662 వికలాంగులు 546, వితంతువులు 1641, చేనేత కార్మికులు 18, గీతా కార్మికులు 7, బీడీ పెన్షన్ దారులు 2864 మంది పెన్షన్ లబ్ధిపొందుతున్నారు.

ఆంధ్రజ్యోతి: ఒంటరి మహిళాల దరఖాస్తులు ఎన్ని వచ్చాయి. ?

క్లర్క్: ఒంటరి మహిళాల కోసం 172 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: దరఖాస్తులు చేసుకున్న తర్వాత ఒంటరి మహిళలకు పింఛన్ ఎప్పుడు మంజూరు చేస్తారు. ?

క్లర్క్: ప్రస్తుతం దరఖాస్తుచేసుకున్న ఒంటరి మహిళలకు .జులై నెలలోనే మంజూరు చేయించాం.

- ఆర్మూర్ అర్బన్

లెన్స్ స్టోరీ

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



పట్టణంలోని హుస్నాబాద్ కాలనీ ధనలక్ష్మీ కల్యాణమండపం వెనుక ట్రాన్స్‌పార్మర్‌లు కంచెలేకపోవడం ప్రమాదకరంగా మారింది. ఈ కాలనీలో ట్రాన్స్‌పోర్టు ఉండటంతో వాహనాలు వస్తుపోతుంటాయి. అకస్మతుగా ఎవరైన తాగిన మైకంలో ట్రాన్స్‌పార్మర్‌ను పట్టుకుంటే మరణించడమే కాయం. కొన్ని సందర్భాలలో మూగ జీవులు చనిపోయిన దాఖలాలెన్నో ఉన్నాయి. వెంటనే అధికారులు ట్రాన్స్‌పార్మర్ చుట్టు కంచెను ఏర్పాటు చేయాలి

- ఆర్మూర్ అర్బన్

'ఆంగ్ల భాష పరిజ్ఞానం మెరుగుపడితే ఉద్యోగావకాశాలు'

ఆర్మూర్ రూరల్: విద్యార్థులు ఆంగ్లభాషలో పరిజ్ఞానం మెరుగుపరచుకున్నప్పుడే ఉద్యోగావకాశాలు ఉంటాయని టాస్క్ ప్రతినిధి సుగుణాకర్ అన్నారు. ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్స్‌అండ్ నాలెడ్జి (టాస్క్) ఆధ్వర్యంలో డిప్లోమా తృతీయ సంవత్సరం విద్యార్థులకు పర్సనల్ ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్ పై రెండు రోజుల వర్క్‌షాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ప్రతినిధి సుగుణాకర్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన విద్యతో పాటు ఆంగభాష పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకున్నప్పుడే విద్యార్థులకు ఉద్యోగవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఇందుకు సరైన శిక్షణ పొందాలని అప్పుడే సరైన ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్, డైరెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, డీన్ . రాంప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌కు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులు

'అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం'

నందిపేట: తెలంగాణ ప్రత్యేకరాష్ట్రం అభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని అసెంబ్లీ మాజీ స్పీకర్ కేఆర్ సురేష్ అన్నారు. బుధవారం నందిపేట మండలంలోని ఖుద్వాన్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాడు సోనియా గాంధీ ఆధ్వర్యంలో రాష్ట్రం విభజిస్తే, రాజ్యాంగం ప్రకారం ఎలా అభివృద్ధి చేయాలో ఆలా రెండు ప్రభుత్వాలు చేయడం లేదని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినందుకు పైగా ప్రతీరోజు విమర్శల వర్షం కురిపిస్తున్నారని సురేష్ రెడ్డి తెలిపారు. ఇటీవల ఎస్సారెస్పీ పునరుర్జీవన సభలో కేసీఆర్ ప్రసంగం సరిగాలేదన్నారు. ఆనాడు దేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పెద్ద ప్రాజెక్టు తీసుకువస్తే, ఇందిరాగాంధీ ఎస్సారెస్పీని ప్రారంభించిందని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ రంగాన్ని విస్మరించిన ప్రభుత్వాలకు ప్రజలే గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బండి నర్సాగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ఇంద్రుడు, నాయకులు సురకంటి రాజారెడ్డి, పీసీ భోజన్న, కంచెట్టి గంగాధర్, మంద మహిపాల్, తోట మహేష్, మూడెడ్ల లింగం, నర్సయ్య, తుక్కన్న, తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ స్పీకర్ సురేష్‌రెడ్డి

మహిళలకు ఉచిత యోగా శిక్షణ

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణంలోని శ్రీవాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో ఈ నెల 17 న గురువారం మహిళలకు ఉచిత యోగశిక్షణ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతిసింగ్ బబ్లు తెలిపారు. ఈ నెల 17నుంచి 27వ తేదీ వరకు ఉదయం 5.30 గంటల నుంచి 7.30 వరకు యోగలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. యోగ శిక్షకుడు రాజేందర్ యోగలో శిక్షణ ఇవ్వబడునన్నారు. మహిళల రుగ్మతలను తొలగిపోవడానికి యోగ ఎంతో ఉపయోగకరమని ఈ యోగను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

28న మండల సర్వసభ్య సమావేశం

మాక్లూర్: మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 28న మండల పరిషత్ సమావేశహాల్‌లో ఉదయం 11గంటలకు ఎంపీపీ గురిజాల శిరీష అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ఎంపీడీవో సక్రియానాయక్ తెలిపారు. కావున సభ్యులు సమావేశానికి సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా

ఆర్మూర్ అర్బన్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసి ఎంపాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్మూర్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రవిచందర్, అర్గుల్ రమేష్ మాట్లాడుతూ ఆర్టీసీలో ఒక్కో విభాగాన్ని ప్రైవేట్ పరం చేయడాన్ని విరమించాలన్నారు. వేతన సవరణ అమలు చేయాలని లేని పక్షంలో 30 శాతం జీవనభృతి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిపోలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, పెంచిన కిలో మీటర్లను తగ్గించాలని, లేని పక్షంలో ఈ నెల 22న రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక నిరహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో సుదర్శన్, కార్యదర్శి బదాం సంతీష్, అశోక్, బాలాజీ, గోవర్దన్, రాజారాం, కార్మికులు పాల్గొన్నారు.

హలో..హలో.. నందిపేట్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036913	వైద్యాధికారి	8897969543	ఎస్ఐ	9440795436
ఎంపీడీవో	9989050838	పశువైద్యాధికారి	9491377744	హౌసింగ్ ఏఈఈ	7799722949
ట్రాన్స్‌కో ఏడీఏ	9440811622	ట్రాన్స్‌కోఏఈ	9440811621	డిప్యూటీ తహసీల్దార్	984842003
ఎంఈవో	9949966300	ట్రాన్స్‌కోఏఈ నూత్‌పల్లి	9440811622	మండల వ్యవసాయాధికారి	8886613133
ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ	9959558287				

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలి

● పిల్లలు డయేరియా, న్యూమోనియా, బ్రేన్ ఇన్‌పెక్షన్ లాంటి వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకే వాక్సిన్ ● దేగాం వైద్యాధికారిణి స్వాతివినూత్న



విద్యార్థునుల మీజిల్స్, రూబెల్లా టీకాలను వేయించాలని ర్యాలీ



మామిడిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆర్మూర్ రూరల్ : తొమ్మిది నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పని సరిగా మీజిల్స్ రూబెల్లా, టీకాలు వేయించాలని దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి స్వాతివినూత్న అన్నారు. నేటినుంచి వచ్చే నెల 17వ తేదీ వరకు నెల రోజుల పాటు ఈ టీకాలు వేయనున్నారు. మీజిల్స్ వైరల్ ఇన్‌పెక్షన్ ఈ వైరల్ సోకినప్పుడు పిల్లలకు తట్టు వస్తుందన్నారు. అలాంటి పిల్లలో పోషకాహర లోపం ఎక్కువ ఉండి అనారోగ్యానికి గురవుతారన్నారు. పిల్లలు డయేరియా, న్యూమోనియా, బ్రేన్ ఇన్‌పెక్షన్ లాంటి వ్యాదుల బారిన పడి పిల్లలు మరణించే అవకాశాముంటుందన్నారు. అధిక శాతం 15 సంవత్సరాల లోపు పిల్లలు మీజిల్స్ వల్లే మృతి చెందుతున్నారని నిర్ధారణ అయ్యిందని డాక్టర్ స్వాతివినూత్న తెలిపారు. దీనిని పూర్తిగా నివారించడానికి తొమ్మిది నెలల వయస్సు వారి నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఎంఆర్ వాక్సిన్ వేస్తున్నారన్నారు. ఇంతకు ముందు టీకా వేయించిన వారికి కూడా వేయవచ్చని ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. రూబెల్లా వల్ల పుట్టే పిల్లలు జబ్బుల బారిన పడతారాని వీరిలో మోతిబిందు, దృష్టిలోపం, బరువు తక్కువగా ఉండడం లాంటి సమస్యలుంటాయని దీని నివారణకు మీజిల్స్ రూబెల్లా టీకా వేస్తారని ఆమె తెలిపారు. దేగాం ప్రాథమిక ఆరోగ్య పరిధిలో 23వేల 539 మంది పిల్లలు ఉన్నట్టు గుర్తించామని వీరిలో 18,173 మంది స్కూల్ పిల్లలు కాగా 5,366 మంది ఇతర పిల్లలకు టీకాలు వేయాల్సి ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పని సరిగా మీజిల్స్ రూబెల్లా టీకా వేయించాలని ఆమె కోరారు.

ఆర్మూర్అర్బన్: తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న టీకాలను వాడాలని కోరుతూ గురువారం జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నుంచి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ రిజిస్ట్రేషన్ కార్యాలయం , శాస్త్రీనగర్, ఎంపీడీవో కార్యాలయం మీదుగా తిరిగి పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో తట్టు, రూబెల్లా నివారణ కు 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు మీజిల్స్, రూబెల్లా టీకాలను వేయించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. తట్టు ఒక ప్రాణంతక వ్యాధి అని దీంతో న్యూమోనియా ,విరేచనాలు, మెదడు వాపు వంటి వ్యాదులకు గురవుతారని తెలిపారు. ఈ వ్యాధి దగ్గు, తుమ్మడం వలన ఒకరినుంచి మరోకరికి సోకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి. శ్రీనివాస్, ఎండి అశ్వక్ అహ్మద్, కె. రమేష్, అహ్మదోద్దీన్, ఏఎన్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ మండలం మామిడిపల్లిలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధులు, దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మిజిల్స్ రుబెల్లా టీకా అవగాహన ర్యాలీ నిర్వహించారు. 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పని సరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని విద్యార్థులు నినాదాలు చేస్తు ర్యాలీ పాఠశాల నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చెనెల 17వ తేదీవరకు నెల రోజుల పాటు మిజిల్స్ రుబెల్లా టీకాలు వేయనున్నారు. మొదటి రెండు వారాలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, మిగిత రెండు వారాలు బడి బయట పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలలో, అంగన్‌వాడీ కేంద్రాలలో టీకాలు వేసే కార్యక్రమం ఉంటుందవైద్యసిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శంకర్, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మన్, ఆరోగ్య కార్యకర్తలు శ్యామల, అరుణ, రమాదేవి, మమత, శిరీష , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

ఆర్మూర్ అర్బన్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపాల గ్రామీణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్మూర్‌లోని ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట నిరవదిక సమ్మెలో పాల్గొన్నారు. తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణతో పాటు ఎనిమిది గంటలు పని కల్పించాలని సివిల్ సర్వెంట్ హోదా, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపాల గ్రామీణ ఉద్యోగులు గుండ శ్రీనివాస్, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కాంతయ్య, భూమన్న, డివిజన్‌లో తపాల ఉద్యోగులు పాల్గొన్నారు.

తెలంగాణ నాయీ బ్రాహ్మణ ఐక్యసేవా సంఘం అధ్యక్షుడిగా మామిడి నరేష్

నంది పేట: మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ నాయీ బ్రాహ్మణ ఐక్య సేవా సంఘం మండల ఎన్నికలు జరిగాయి. జిల్లా అధ్యక్షులు రాశమల్లు రమేష్, ప్రధాన కార్యదర్శి అరిగెల నరహరి ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నికలు జరిగాయి. మండల అధ్యక్షుడిగా మామిడి నరేష్, ప్రధాన కార్యదర్శిగా మినుకూరి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా వాసరి దాసులు ఎన్నికైనారు. అలాగే కోశాధికారిగా కడారి గంగాప్రసాద్, సలహదారులుగా కడారి నారాయణ, కడారి మోహన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

పాఠశాలలో స్టేజీ నిర్మాణ పనులు ప్రారంభం

నంది పేట:మండలంలోని తొండాకూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సుమారు రూ.70వేల వ్యయంతో నిర్మించిన స్టేజీని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతి ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు వొరక కుర్మె దేవన్న తండ్రి వొరక కుర్మె చిన్న భోజన్న జ్ఞాపకార్థం స్టేజీని నిర్మించారు. ఆయన కుమారులువొరక కుర్మె దేవేందర్, కుర్మె భోజన్నలు పర్యవేక్షంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్బగోని లింబాగౌడ్, ఉప సర్పంచ్ సక్కరి, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు డాక్టర్ ఫరీద్, టీచర్లు తదితరులు ఉన్నారు.

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం మామిడిపల్లి శివారులో పేకాటాడుతున్న ఏడుగురిని బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు. వారివద్ద నుంచి 25 వేల 90 రూపాయల నగదు, పేకముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. వీరిని గురువారం కోర్టులో హాజరుపరుస్తామని ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు.

కొటార్మూర్ హన్మాన్ ఆలయంలో నవగ్రహ పూజ

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం కొటార్మూర్‌లోని తిరు మల కాలనీ హన్మాన్ ఆలయంలో బుధవారం నవగ్రహాల పూజ, యజ్ఞం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం నవగ్రహాల ప్రతిష్టాపన, దీపస్తంభం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు ఆలయ కమిటీ భూమేశ్వర్, ఉపాధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, ఆలయ పూజారి నంబి నరేష్, పురోహితులు మురళీధర్ శర్మ, అంకు శర్మ, సాయిశర్మ పాల్గొన్నారు.

ముగిసిన నవ గ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు

నంది పేట: మండలంలోని నికాల్‌పూర్ గ్రామంలో హనుమాన్ మందిరం అవరణలో నవ గ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలు ముగిశాయి. ఈ నెల 12న ప్రారంభమైన ఉత్సవాలు నాలుగు రోజుల పాటు జరిగాయి. ఇందులో భాగంగా బుధవారం నవ గ్రహల ప్రతిష్ఠాపన వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ మంగి రాములు మహారాజ్ చేతుల మీదుగా జరిగింది. ముందుగా భక్తి శ్రద్ధలతో బ్రాహ్మణులు యజ్ఞం, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూడ శేఖర్, డొంకేశ్వర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ ఛైర్మన్ జైడి తిరుపతిరెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.



విగ్రహాలకు పూజలు చేస్తున్న మంగి రాములు మహారాజ్

'ప్రిన్సిపాల్‌పై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

నంది పేట: మండలంలోని అయిలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ యాకునుద్దిన్‌పై దౌర్జన్యం చేసి, అవమానపరిచిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మండల తహసీల్దార్ ఉమాకాంత్‌కు నందిపేట ముస్లింలు ఫిర్యాదు చేశారు. ఈ నెల 15న జాతీయ జెండా ఆవిష్కరణ విషయంలో ప్రిన్సిపాల్‌ను రోడ్డుమీదకు లాక్కొంచిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆర్మూర్ రూరల్ సీఐ నర్సింహ స్వామికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసీ అధ్యక్షుడు ఎండి మజారోద్దిన్, జమాతే ఇస్లామి హింద్ సభ్యులు, యువకులు తదితరులు ఉన్నారు.



నందిపేట తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ముస్లింలు

మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఆర్మూర్ రూరల్: మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా విద్యార్థికి 12 రూపాయల స్లాబ్‌రేట్ ఇవ్వాలని మధ్యాహన భోజన ఏజెన్సీ నిర్వాహకులను కార్మికులుగా గుర్తించి వారికి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సామాజిక ప్రమాద బీమాసౌకర్యం కల్పించాలని, సబ్సిడీపై వంటగ్యాస్ సిలిండర్‌లను సరఫరా చేయాలని ఆయన కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు రిలే నిరాహార దీక్ష చేపట్టిన ప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న డీఈవో కార్యాలయాన్ని ముట్టడించానున్నామన్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి అని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కమ్మర్‌పల్లి: కృష్ణాష్టమి వేడుకలను బుధవారం మండలంలోని కోనసముందర్ గ్రామంలోఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంనిర్వహించగా గ్రామ యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉట్టికొట్టే కార్యక్రమం కన్నులపండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షుడు బాలెరావు రమేష్, సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు,మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు

.**ఆర్మూర్ రూరల్ :** ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని నలంద హైస్కూల్‌లో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు , గోపికల వేషధారణలో ఉట్టికొట్టే కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాగర్ , కరస్పాండెంట్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కోనసముందర్‌లో ఉట్టికొడుతున్న యువకులు

ఏర్గట్ల: మండల కేంద్రంలోని గుండం వద్ద గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు గుండం వద్దకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఉట్టే కొట్టే కార్యక్రమాన్ని తిలకించారు.కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

వెంగళప్ప : అవును

టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.

టీచర్ : మరి!

వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి



10,000 ఆమ్లెట్ ఫెస్టివల్



ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్



దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం
జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR
కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

మార్కెట్‌యార్డులో మాయాజాలం

● సూపర్‌వైజర్లదే చేతివాటం ● ఆందోళన చెందుతున్న రైతులు

ఖిల్లా: వ్యవయసాయ మార్కెట్‌యార్డ్‌లో కమీషన్ ఏజెంట్లు, సూపర్‌వైజర్ల హవా కొనసాగుతోంది. దీంతో నిజామాబాద్ మార్కెట్ యార్డుపై రైతులకు ఉన్న నమ్మకం రోజు రోజుకూ సన్నగిల్లుతోంది. వ్యాపారులను నమ్మలేని పరిస్థితి ఎదురవుతోంది. వ్యవసాయ మార్కెట్ సూపర్‌వైజర్లు, కమీషన్ ఏజెంట్లు సూచించిన ప్రకారం ధరలు నిర్ణయం జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో వ్యాపారులు నష్టాలపాలవుతున్నట్లు సమాచారం. సూపర్‌వైజర్లు సూచించిన వాటికి వారు చెప్పిన ధర ఇవ్వడం జరుగుతుంది. వారి మాటలను నమ్మి వ్యాపారులు కొనుగోలు చేసిన సరుకుకు నష్టం రావడంతోనే వ్యాపారులు నష్టాలపాలవుతున్నట్లు తెలిసింది. పైగా రైతుల సరుకు తరలించేందుకు కావాల్సిన అన్ని వసతులు ఆయనే కల్పించాల్సి వస్తోంది. కమీషన్ ఏజెంటుకు కమీషన్ సైతం ఆయనే ఇవ్వాల్సి ఉంటుంది. పైనా ధర రాకుంటే నష్టాలు తప్పవని తెలిసింది. మార్కెట్‌లో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన సరుకును వ్యాపారులు ఇతర ప్రాంతాలకు చెందిన వ్యాపారులకు విక్రయిస్తారు. ఇక్కడ వీరు తీసుకున్న సరుకు నాణ్యతను బట్టి వారు ధరలు నిర్ణయిస్తారు. ఈ క్రమంలో మార్కెట్‌లో రైతుల వద్ద కొనుగోలు చేసిన సరుకు ధరకు హోల్‌సేల్ వ్యాపారుల ధరల్లో వ్యత్యాసం కనిపిస్తోంది. దీంతో ఇక్కడి వ్యాపారులకు నష్టాలు వస్తున్నాయని సమాచారం. ఇలా జరుగడం వల్లనే వ్యాపారులు రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించలేని పరిస్థితి ఎదురవుతోంది. పైగా వారు ఫైనాన్సర్ల వద్ద తెచ్చిన డబ్బులకు వడ్డీలు పెరిగి నష్టాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఏడు వ్యాపారులు బిచాన ఎత్తేస్తున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. తెలంగాణాలోనే అతి పెద్ద వ్యవసాయ మార్కెట్‌యార్డ్ నిజామాబాద్‌లో ఉంది. దీనికి గత 60ఏళ్లుగా మంచి పేరుంది. ఇక్కడికి తరలించిన రైతుల సరుకు కొనుగోలు జరుగుతుందని రైతులు నమ్ముతారు. మద్దతు ధర రాకున్నా, కమీషన్ ఏజెంట్ల మోసాలు పెరిగినా ఈ మార్కెట్‌కే తమ సరుకులను తరలిస్తారు. నిజామాబాద్ జిల్లాతో పాటు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన రైతులు ఇక్కడికే వస్తారు. ప్రధానంగా నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ పసుపుకు పెట్టింది పేరు. మహారాష్ట్రలోని సాంగ్లీ పసుపు మార్కెట్ తర్వాత నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌కే పేరుంది. దీంతో ఆయా జిల్లాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పసుపును సాగు చేస్తారు. అయితే ఇటీవల యార్డ్‌కు చెందిన వ్యాపారులు ఏట ఒకరు బిచాన ఎత్తుస్తుండడంతో రైతుల్లో ఆందోళన కలుగుతోంది. ప్రతి ఏడు మార్కెట్‌యార్డ్‌కు చెందిన వ్యాపారీ పరారు కావడంతో ఈ మార్కెట్‌పై రైతులు పెట్టుకున్న నమ్మకం పూర్తిగా పోతుంది. ఈ ఏడాది ఇద్దరు వ్యాపారులు బిచాన ఎత్తేసిన ఘటనలు జరిగాయి. గత ఐదు నెలల క్రితం మార్కెట్‌కు చెందిన ఓ వ్యాపారీ సుమారు 70లక్షలతో రైతులకు టోకరా వేసిన సంఘటన మరువక ముందే తాజాగా మరో వ్యాపారీ బిచాన ఎత్తేశారు. ఆయన ఫైనాన్సర్లకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉండి పరారైనట్లు సమాచారం. ఫైనాన్సర్లతో పాటు పలువురు రైతులకు సైతం డబ్బులు చెల్లించాల్సి ఉన్నట్లు తెలిసింది.

పర్యవేక్షణ లేకే మోసాలు..

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

Asian Laxmikala Cinepride - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

Asian SPR Multiplex Kukatpally - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

Asian Cinemas Attapur - అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

Asian Radhika Movieplex Kapra - కాప్రా 10.40,1.25,4.30,10.30

Asian Shiva Ganga - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

Asian Cine Square Uppal - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR Cinemas Inorbit Mall 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR Cinemas RK Complex ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR Cinemas Central Mall 10.10,1.20,4.20,7.50,11.00

PVR Cinemas Froum Mall 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas Ameerpet 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas Shameerpet ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis Kukatpally 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - Malkajgiri 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis Attapur 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI Secunderabad ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కొంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

Miraj Cinemas 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK Multiplex L.B.Nagar 10.45,1.45,4.45,10.30

Asian Cinemas - హన్మకొండ 10.30,4.25,10.15

Geetha Asian - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

ఆంధ్రజ్యోతి
16 6
బాల్కొండ
నిజామాబాద్ । గురువారం 17 ఆగస్టు 2017
బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

హలో..హలో.. కమ్మర్‌పల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	9989050835	ఏపీఎం	8790990172	ఏఈ ట్రాన్స్‌కో	9440811640
తహసీల్దార్	9491036906	ఏపీవో	7095510115	ఏవో	7288894583
ఈవోపీఆర్డీ	8333852397	ఎంఈవో	7396245978	ఉ.తహసీల్దార్	9721824174
ఎస్సై	9440795458	ఏఈపీఆర్	9848423005	కస్తూర్బా స్కూల్ ప్రత్యేకాధికారి	9493548697
ఎఫ్‌ఆర్‌వో	7382633362	ఏఈ ఇరిగేషన్	9704917669		

ఇంటర్వ్యూ

రూ. 22 కోట్ల 72 లక్షలతో అంతర్గత పైప్‌లైన్, ట్యాంకుల నిర్మాణం



అనిల్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వం చేపడుతున్న మిషన్ భగీరథ పథకం నిర్వహణ పనులు ఏదశకు చేరుకున్నాయి?

ఏఈ: ప్రస్తుతం గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్ నిర్మాణం పూర్తి కాగా, ట్యాంకుల నిర్మాణం జరుగుతోంది.

ఆంధ్ర జ్యోతి: ఆర్‌డబ్యూఎస్‌ద్వారా మండలంలో ఏపనులు చేపడుతున్నారు?

ఏఈ: ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఇంట్రా విలేజ్ క్రింద మంచి నీటి పైప్‌లైన్, ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నాము.

ఆంధ్రజ్యోతి: ఇంట్రా విలేజ్ పథకం కోసం ఎన్ని నిధులు మంజూరయ్యాయి?

ఏఈ: అంతర్గత పైప్‌లైన్, మంచి నీటి ట్యాంకుల నిర్మాణం కోసం రూ.22 కోట్ల 72 లక్షలు మంజూరు అయ్యాయి.

ఆంధ్రజ్యోతి: ఈపథకం క్రింద మొదట ఏ గ్రామాన్ని ఎంపిక చేశారు?ఏ దశకు చేరుకున్నాయి?

ఏఈ: నియోజకవర్గంలోని ఐదు మండలాలు నాల్గోవిడతలుగా ఎంపిక చేశాము.

ఆంధ్రజ్యోతి: ఏఏ గ్రామాల్లో పైప్‌లైన్, ట్యాంకులు ఏర్పాటు చేస్తారు?

ఏఈ: పాత బాల్కొండ మండలంలో 25గ్రామాలకు గానూ 14 ఆవాసాలలో ట్యాంకులు,11ఆవాసాలలో పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నాము.


ఆంధ్రజ్యోతి: ఏఏ గ్రామాల్లో మంచి నీటి ట్యాంకులు నిర్మిస్తున్నారు?

ఏఈ:బాల్కొండ, వన్నెల్(బి), కిసాన్ నగర్, చిట్టాపూర్, ముప్కాల్, బుస్సాపూర్, పోచంపాడ్, దూదిగాం, మెండోరా, సావెల్, వెల్కటూర్, నడ్మితాండ, రెంజర్ల, కొత్తపల్లి గ్రామాల్లో ట్యాంకులు నిర్మిస్తాం.

-బాల్కొండ

లెన్స్ స్టోరీ

ఎండుతున్న హరితహారం మొక్కలు



బాల్కొండ: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం మొక్కలు అధికారుల పర్యవేక్షణ లోపంతో ఎండిపోతున్నాయి. బాల్కొండ మండలం బోదెపల్లి గ్రామ శివారులోని శుక్రవారం దేవి ఆలయం వద్ద జాతీయ రహదారి పక్కన మొక్కలు నాటకుండా పడేశారు. అధికారరుల పర్యవేక్షణలోపంతో ఎక్కడ చూసినా హరితహారం మొక్కలు మూలన పడ్డాయి.అధికారులు పర్యవేక్షించి లక్ష్యం పూర్తి చేసేలా తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ‘త్రీఆర్స్’

● అభ్యసనాభివృద్ధే లక్ష్యంగా తరగతుల నిర్వహణ ● వెనుకబడిన విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణిత సామర్థ్యాల పెంపుపై దృష్టి



బాల్కొండ కస్తూర్బా గాంధీ విద్యాలయం

బాల్కొండ: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం దిద్దుబాటు చర్యల్లో భాగంగా 3 ఆర్స్ పేరుతో అభ్యసనాభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కార్యచరణ ప్రకారం 1 నుంచి 9వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు అభ్యసనాభివృద్ధి పేరుతో సాయంకాలం వేళల్లో ప్రత్యేక తరగతులు చేపడుతున్నారు. చదవడం, రాయడం, గణిత చతుర్విధ ప్రక్రియలు పెంపొందేలా కార్యక్రమాలు చేపడుతోంది. అన్ని ప్రభుత్వ, కస్తూర్బా గాంధీ, ఆశ్రమ, ఆదర్శ, ఎయిడెడ్ పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు మండలాల వారీగా జూలై 24 నుంచి 29 వరకు శిక్షణ పూర్తి చేశారు.

వెనుకబడిన విద్యార్థుల గుర్తింపు...

సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించేందుకు జులై 31న అన్ని పాఠశాలల్లో 1 నుంచి 9 తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితంపై పరీక్షలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు సాధించిన మార్కులను బట్టి సామర్థ్యాలు సాధించిన వారు, సామర్థ్యాలు సాధించని వారు అని రెండు గ్రూపులుగా విభజించారు. విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులకు దత్తత ఇచ్చారు. పాఠశాలలు పని చేసే రోజుల్లోనే వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఆయా ఉపాధ్యాయులకు సాయంత్రం రెండు క్లాసులు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

విద్యార్థుల సంఖ్యను బట్టి గ్రూపులు...

పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి వెనుకబడిన వారిని 1 నుంచి 9 తరగతి వరకు కనీస సామర్థ్యాలు పెంచేలా ఒక్కో గ్రూపుకు ఒక్కో ఉపాధ్యాయుడు దత్తత తీసుకుంటారు. దత్తత తీసుకున్న విద్యార్థుల పట్ల కనీస సామర్థ్యాలు పెంచేలా అవగాహణ కల్పించాలి. ప్రతి పది రోజులకోసారి విద్యార్థుల సామర్థ్యాలపై పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష ఫలితాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందజేయాల్సి ఉంటుంది. దీంతో వెనుకబడిన విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరగడంతో పాటు వివిధ సబ్జెక్టుల్లో ప్రావీణ్యం పొందే వీలుంటుంది.

వెనుకబడిన విద్యార్థుల పట్ల దృష్టి సారించాం..



వెనుక బడిన విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాము. తెలుగు, ఆంగ్లం, గణితం, చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు మెరుగుపడేలా 3 ఆర్స్ కార్యక్రమాలు అమలు చేస్తున్నాము. విద్యార్థుల సంఖ్యను బట్టి పాఠశాలలో ఉపాద్యాయులకు దత్తత ఇచ్చాం. వారికి సంబంధించిన సబ్జెక్టుల్లో సామర్థ్యాలు పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నాం.

- రాజేశ్వర్, ఎంఈవో, బాల్కొండ

‘పది’ టాపర్లకు నగదు ప్రోత్సాహకాలు

వేల్పూర్: మండలంలోని పచ్చల నడ్కుడ గ్రామ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నోముల గంగారెడ్డి స్మారకార్థం నగదు ప్రోత్సహకాలు అందజేశారు. ఇంగ్లీష్ , తెలుగు మీడియంలకు చెందిన 12 మంది విద్యార్థులలో ప్రథమ ర్యాంకు సాధించిన ఆరుగురికి రూ. 1000, ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన ఆరుగురికి రూ. 500 చొప్పున నగదు ప్రోత్సహంతో పాటు మెమోంటేలను నోముల గంగారెడ్డి ట్రాస్టు సభ్యులు అందజేశారు. నగదు ప్రోత్సహకాలు అందుకున వారిలో భాగ్యశ్రీ, ఐశ్వర్య, సుస్మిత, మానస, సంజయ్, రూప, పి. రాజు, అఖీల, రుచిత, దీపిక, వీరజ్, సాయిప్రసన్నలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ సంతోష్, ఎంపిటీసీలు రవి, లక్ష్మీలింబాద్రి, జి. సత్యనందం, హెచ్‌ఎం సురేష్, సొసైటీ చైర్మన్ సంజీవ్, నోముల గంగారెడ్డి, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



పచ్చల నడ్కుడలో ‘పది’టాపర్లకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న గంగారెడ్డి

ఒక్క వ్యాక్సిన్‌తో..రెండు వ్యాధులు దూరం

● బాలలు మీజిల్స్(తట్టు), రుబెల్లా బారిన పడకుండా రక్షణ
● నేటి నుంచి అన్ని చోట్ల వ్యాక్సినేషన్ ప్రారంభం

బాల్కొండ: తట్టు(మీజిల్స్) రూబెల్లా(శరీరంపై మచ్చలు ఏర్పడే ఓ రకమైన వ్యాధి)ల బారిన పడకుండా చిన్నారులను కాపాడేందుకు రక్షణ వలయం ఏర్పడబోతోంది. ఈ రెండు ప్రాణాంతక వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒకే వ్యాక్సిన్‌ను నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అందించనున్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు గల పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయనున్నారు. ఇదివరకే పిల్లలకు ఎంఎంఆర్, ఎంఆర్ టీకాలు వేయించినా తప్పని సరిగా వేయించాల్సిందే. ఈ తర్వాత సాధారణ టీకాలతో పాటు దీన్ని కూడా చిన్నారులందరికీ ఆస్పత్రుల్లో వేయడాన్ని తప్పనిసరి చేయబోతున్నారు. అన్ని పాఠశాలలు, కమ్యూనిటీ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు వేస్తారు. శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఆరోగ్య కార్యకర్తలు ఈటీకాలు వేయనున్నారు. మరిన్ని వివరాల కోసం సమీప ఏఎన్‌ఎం, ఆశావర్కర్లను, అంగన్‌వాడీ కార్యకర్తలను సంప్రదించొచ్చు.

మరణానికి దారితీసే ‘మీజిల్స్‘

మీజిల్స్‌ను వాడుక భాషలో తట్టు అని పిలుస్తారు. ఇది ప్రాణాంతకమైన వ్యాధి. దీని కారణంగా చిన్నారులు న్యూమోనియా, విరేచనాలు, మెదడు వాపు వ్యాధులకు గురవుతారు. ఒక్కోసారి మరణానికి దారి తీయొచ్చు. దగ్గడం, తుమ్మడం ద్వారా ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. మీజిల్స్ వ్యాధి తీవ్రమైన అంటువ్యాధి. ఈ వ్యాధి సోకడం వల్ల 5సంవత్సరాల పిల్లలకు డయేరియాతో పాటు పైన తెలిపిన వ్యాధుల కారణంగా మరణాలు సంభవించవచ్చు.

‘రూబెల్లా‘తో మొహంపై మచ్చలు

రూబెల్లా వ్యాధి శరీరంపై మచ్చలు ఏర్పడే ఓ రకమైన వ్యాధి. రూబెల్లా వైరస్ భారిన పడిన చిన్నారుల్లో తొలి దశలో మొహంపై మచ్చలు కనిపిస్తాయి.అవి క్రమేనాఅవిశరీర మంతా వ్యాప్తి చెంది, మచ్చలు మచ్చలుగా ఏర్పడుతాయి. గర్భస్థ శిశువుకు రుబెల్లా వచ్చినప్పుడు అది తల్లికి కూడా సంక్రమించే అవకాశాలు ఉంటాయని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. దీనిద్వారా తరుచూ అబార్షన్ కూడా జరిగే ప్రమాదం ఉంటుంది. ఇది తల్లి, బిడ్డలకు ప్రాణాపాయమే అని నివారణ ఒక్కటే మార్గమని అంటున్నారు.

‘సీపీఎస్ విధానాన్ని రద్దుపర్చాలని కోరుతూ సామూహిక సెలవు కోరిన టీచర్లు’

కమ్మర్‌పల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దు పర్చాలని కోరుతూ సెప్టెంబర్ 1 సామూహిక సెలవు కోరుతూ మండలంలోని కోనాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు బుధవారం స్థానిక ప్రధానోపాధ్యాయురాలికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 1 2014 తరువాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి రాష్ట్రవ్యాప్తంగా(సీపీఎస్) నూతన పెన్షన్ విధానాన్ని అమలుపరుస్తున్నారు. ఈవిధానంవల్ల ఉద్యోగ, ఉపాధాయులకు గ్రాట్యూటి, డెత్ గ్రాట్యూటీ, ఫ్యామిలీ, వ్యక్తిగత పెన్షన్‌లాంటి సదుపాయాలు లేవు, చనిపోయిన వారి కుంటుంబాలకు ఎలాంటి కుటుంబ భద్రత లేదన్నారు. సీపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టిన సెప్టెంబర్ 1ని చీకటి దినంగా పరిగనిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సామూహక సెలవుదినంగా ప్రకటించినందున తాముకూడ సెలవు పెడుతున్నామని సెలవు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, రాజశేఖర్, శారద, గీత ఉన్నారు.

లింబాద్రి గుట్టపై భక్తుల సందడి

బీమ్‌గల్: భీమ్‌గల్ లింబాద్రి గుట్టపై బుధవారం స్వామి వారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రావణమాసం కావడంతో ప్రతిరోజు కొండపై శ్రీలక్ష్మీ నర్సింహస్వామిని దర్శించుకొని స్వామివారికి మొక్కలు చెల్లించుకునేందుకు భక్తులు ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుండి తరలివస్తున్నారు. ఇందులో భాగంగానే సోమవారం భక్తులు ఉదయం నుండే కొండపైకి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

వృద్ధ మహిళకు ‘చేయూత’ ఆర్థిక సహాయం

కమ్మర్‌పల్లి:మండంలోని కోనాసముందర్ గ్రామానికి చెందిన ఒంటరి వృద్ధ మహిళ సబ్బాని మంగుకు గ్రామ చేయూత స్వచ్ఛంద సంస్థ 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసింది. బుధవారం గ్రామంలోని వృద్దురాలి ఇంటికి వెళ్లి సంస్థ సభ్యులు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె అంజమ్మ, సంస్థ సభ్యులు లింబాద్రి, శ్రీను, ముల్లె శోభన్, ముకేష్, నరేష్ ఉన్నారు.

గట్టుపొడిచిన వాగును సందర్శించిన కొనాసముందర్ గ్రామస్థులు

కమ్మర్‌పల్లి: మండంలోని ఇనాయత్‌నగర్, నర్సాపూర్ గ్రామాల మధ్య నిర్మాంచిన గట్టుపొడిచిన వాగును కోనాసముందర్ గ్రామస్థులు బుధవారం సందర్శించి కాలువనిర్మాణ పనులను పరిశీలించారు. కాలువల్లో కొంతమేర పనులు జరుగాల్సిఉందని త్వరితగతిన పనులు పూర్తయితే తమ చెరువు నిండుకుండలా మారుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు, కాలువను సందర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ గుడిసె అంజమ్మ, సింగిల్ విండో వైస్ చైర్మన్ సామ బాపురెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పేరం లింబాద్రి, కలేరి శేఖర్, వీడీసీ అధ్యక్షుడు రమేష్, కమిటీ సభ్యులు ఉన్నారు.

హలో..హలో.. వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈవో	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏవో	9701367502		

'పిల్లలకు తప్పని సరిగా రూబెల్లా టీకాలు వేయించాలి'



మెండోరలో రూబెల్లా టీకాలపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



బాల్కొండలో ర్యాలీని ప్రారంభిస్తున్న అధికారులు

మెండోర : తట్టు, రూబెల్ల వ్యాధుల నివారణ కోసం 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు తప్పక టీకాలు వేయించాలని ఏఎన్ఎం ప్రమీల అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రుబెల్లా టీకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం మాట్లాడుతూ తట్టు, రూబెల్ల వ్యాధులు ప్రాణంతక వ్యాధులని తప్పక పిల్లలకు టీకాలు వేయించాలన్నారు. ఒక టీకా రెండు రకాల వ్యాధులు రాకుండా అరికడుతుందని రూబెల్ల టీకాలు వేయించలేని పక్షములో వైకల్యం పొందే ప్రమాదం ఉందని తెలిపారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు చేపట్టే టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తల్లిదండ్రులు, బాధ్యతగా ప్రతి బిడ్డకు టీకా వేయించి వ్యాధుల నివారణకు కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రమీల, హెచ్ ఎం ఆరాధన, రామకృష్ణ, మనోహర్, సంజీవ్ రావు, బసిరోద్దిన్, సీఆర్పీ బాల్‌రాజ్, పీటీ శ్యామ్, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, సుజాత, ఆశ వర్కర్లు సరోజ, గంగామణి, రాధ, రాజగంగు, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్ : ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం ప్రారంభించనున్న ఎంఆర్ టీకాను 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సులోపు పిల్లలందరు తప్పకుండా తీసుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ అశోక్ తెలిపారు. ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలందరు వందశాతం హాజరయ్యేలా చూడాలని, పిల్లలందరికి ఎంఆర్ టీకా వేయించాలని, అందుకు తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామాలలోని సబ్‌హెల్త్ సెంటర్లు, జీపీ కార్యాలయాల్లో కూడా టీకాను తీసుకోవాలని సూచించారు.

ఏర్గట్లలో..

ఏర్గట్ల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే తట్టు రూబెల్లా తట్టు, రూబెల్లా వ్యాధి నివారణకు ప్రజలో అవగాహన కల్పించేందుకు ర్యాలీని నిర్వహించారు. ఆగష్టు 17 నుంచి వచ్చే నెల 25 వరకు 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు టీకా వేయించాలని, ప్రాణాంతకమైన వ్యాధులను తరిమి కొట్టాలని విద్యార్థులు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలయ్య, పీఆర్టీయూ అధ్యక్షుడు ఆర్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి కంటం భార్గవ, భాస్కర్, గణేష్, ఆరోగ్య కార్యకర్తలు కల్పన, పండరి పాల్గొన్నారు.

తడపాకల్‌లో..

మండలంలోని తడపాకల్ గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మీజిల్స్ రూబెల్లా టీకాల కార్యక్రమమును పురస్కరించుకొని గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీకె రామేశ్వర్, ఎఎన్ఎమ్ వీణా, ఉపాధ్యాయులు బాలస్వామి, ఆనంద్, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ: మీజిల్స్(తట్టు), రూబెల్లా వ్యాధుల నుంచి రక్షించుకోవాలని కోరుతూ బాల్కొండ, ముప్కాల్ మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో అధికారులు బుధవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఒక వ్యాక్సిన్ రెండు వ్యాధులను నివారిస్తుందని నినాధాలు చేస్తూ ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా బాల్కొండలో తహసీల్దార్ పండరినాథ్, ఎంపీడీవో శ్రీనివాస్, వైద్యులు, మెడికల్ ఆఫీసర్స్ ర్యాలీని ప్రారంభించారు. 9 నుంచి 15 ఏళ్ల వయస్సు గల పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని అన్నారు. బాల్కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కిసాన్‌నగర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ముప్కాల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మీజిల్స్, రూబెల్లాపై నినాదాలతో ప్రజలను చైతన్య వంతం చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు సీతయ్య, శ్రీనివాస్, శివశంకర్, రఘు, ఉపాధ్యాయులు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు వనమాల, అనిత, పద్మ, ఆశావర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి: నేటి నుంచి సెప్టెంబర్ 25 నిర్వహించే కార్యక్రమంలో తల్లిదండ్రులు 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సున్న తమ పిల్లలకు మీజిల్స్ రూబెల్లా టీకాలు వేయించాలని చౌట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి పరిధి గ్రామాలు కోనాసముందర్, చౌట్‌పల్లి, హసాకొత్తూర్ గ్రామాలలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు ఇంటిటికి తిరిగి ఈ టీకాలు వేస్తాని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని సూచించారు. ర్యాలీలో మీజిల్స్ రూబెల్లా టీకాలు వేయించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అసుపత్రి వైద్యురాలు సౌజన్య, వైద్యసిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు బుస్సాపూర్‌లో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

మెండోర: మండలంలో బుస్సాపూర్ గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు నేటితో ముగియనున్నాయి. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుల, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన గురువారం జరగనుందని అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో మహగణపతి పూజ, పుణ్యాహవాచం, త్రిశంశతకోటి మండలారాధన స్థాపిత దేవత పూజలు, త్రిశంశతకోటి హావనాలు, రుద్రాక్రమార్చన, కుంకుమార్చన, కార్యక్రమాలు తిరుపతి వేదపండితుల ఆధ్వర్యంలో గంగాప్రసాద్ దీక్షత్, గౌతమ్ శర్మ, అగస్త్య శర్మ, పురోహితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన ఐకేపీ సిబ్బంది

భీమ్‌గల్ : భీమ్‌గల్ తహసీల్దార్ బావయ్యను బుధవారం మండల ఐకేపీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ గా ఎంపికచేసి పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా అవార్డు రావడంతో ఐకేపీ సిబ్బంది సన్మానించారు. సన్మానించిన వారిలో ఏపీఎం పద్మయ్య, సీనియర్ సీసీలు కుంట శ్రీనివాస్, పురవస్తు నరేష్, రఘు, భాస్కర్, మధు, బుచ్చన్న, తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి రూ. 6 లక్షల ఆర్థిక సాయం అందజేత

బాల్కొండ: అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న జలాల్‌పూర్ రైతు కత్తి రాజలింగం కుటుంబానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ. 6 లక్షల ఆర్థిక సాయం చెక్కును తహసీల్దార్ పండరినాథ్ బుధవారం అందజేశారు. బాల్కొండ మండలం జలాల్‌పూర్ గ్రామానికి చెందిన రైతు రాజలింగం పంటలు చేతికి రాక, చేసిన అప్పులు తీరక మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు ఆత్మహత్య కింద కుటుంబానికి చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం రూ. 6 లక్షలు మంజూరు చేసింది. తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ పండరినాథ్, గ్రామ సర్పంచ్ గంగారాం మృతుని భార్య హేమలతకు చెక్కును అందజేశారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు.

సస్యరక్షణ చర్యలతో రైతులకు అధిగుబడులు

వేల్పూర్: రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటల అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయాధికారి శ్రీహరి సూచించారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి (ఎన్) గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ విత్తనోత్పత్తి కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో సోయాబీన్ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ సోయా బీన్ పంట పూత, కాయదశలో ఉన్నందున రైతులు పంటను బాగా గమనించి వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పంటకు తెగుళ్లు, పురుగు కీటకాలు ఉన్నట్లు గమనిచేస్తే వ్యవసాయాధికారుల సూచనను తీసుకోవాలన్నారు. సోయాలో కాండము, ఈగ ఆశిస్తే స్పైనోపాడ్ వంద మిల్లిగ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచ్చికారి చేయాలన్నారు. పచ్చపురుగు, కాయ తొలుచు కొంగలి పురుగు ఆశించినట్లైతే మోనోక్రేటోపాస్ ఒక కేజీ బెల్లం, ఐదు కేజీల తవుడు కలిపిన ఉండలను సాయంత్రం సమయంలో పంటలో చల్లిపురుగు ఉధృతిని తగ్గించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నర్సారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ సంజీవరెడ్డి, ఏఈవో తిరుమల ,ఆదర్శ రైతుల పాల్గొన్నారు.

'సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని విజయవంతం చేయాలి'

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం పెర్కిట్, కొటార్మూర్ శివారులోని ఎల్లమ్మ మందిర ఆవరణలో శుక్రవారం ఆర్మూర్ డివిజన్ గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి నిర్వహిస్తున్నట్లు గౌడసంఘం జిల్లా కన్వీనర్ దేగాం యాదగౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ లింగాగౌడ్, డివిజన్ ఉపాధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, లింగంగౌడ్, శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నా పాపన్నగౌడ్ జయంతి సభకు ఆర్మూర్ డివిజన్‌లోని అన్ని మండలాలకు చెందిన గౌడసంఘం సభ్యులు తప్పక హాజరుకావాలని వారు కోరారు.

రైతులకు టేక్ స్టంప్స్ పంపిణీ

మెండోర : మండల కేంద్రంలో రైతులకు టెక్‌స్టంప్స్‌ను బుధవారం సర్పంచ్ అరుణ నవీన్ గౌడ్, ఏఈవో సంకీర్తన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఏఈవో మాట్లాడుతూ 5000 వేల టేక్‌స్టంప్స్ లను 20 మంది రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ నవీన్, ఏఈవో సంకీర్తన, ఫీల్డ్ అసిస్టెంట్ గంగారాం, రైతులు మూడా రాజారాం, గుర్రం హన్మాండ్లు, కరీం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నాగంపేట్‌లో..

బాల్కొండ: ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామానికి చెందిన రైతులకు బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు టేకు నారును పంపిణీ చేశారు. కార్యాలయంలో ఏఈవో నిషికాంత్, గ్రామ సర్పంచ్ ముత్తెమ్మ భర్త ముత్తెన్న, ఎంపీటీసీ భోజవ్వ భర్త ముత్యంరెడ్డి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



టేకు నారును అందజేస్తున్న అధికారులు

రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో జట్టుకు కస్తూర్బా విద్యార్థినుల ఎంపిక

బాల్కొండ: ఈ నెల 3వ తేదీన డీఎస్ఏ మైదానంలో జరిగిన సీనియర్ మహిళల ఖోఖో పోటీలకు జరిగిన ఎంపికలో బాల్కొండ కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రత్యేకాధికారిణి చైతన్య శాంతి తెలిపారు. పాఠశాలకు చెందిన ఎస్. సంధ్య, ఎ. సరస్వతి హైదరాబాద్ సరూర్‌నగర్‌లో 17 నుంచి 20 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయురాలు స్రవంతి, బోధనా సిబ్బంది వారిని అభినందించారు.

'బీజేపీని బూత్‌స్థాయిలో బలోపేతం చేయాలి'

భీమ్‌గల్: గ్రామస్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ జిల్లా ప్రదాన కార్యదర్శి పుప్పాల శివరాజ్‌కుమార్ అన్నారు. భీమ్‌గల్ మండల కేంద్రంలో బుధవారం బీజేపీ కార్యకర్తల సమావేశం నాగార్జునరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన శివరాజ్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చేలా ప్రజల్ని చైతన్యపరచాలన్నారు. సెప్టెంబర్ 11 నుంచి 13 వ తేదీల్లో తెలంగాణాకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా రానున్నారని, ఈ సందర్భంగా భూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశమవుతారన్నారు. సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని, ఉద్యమ సమయంలో చెప్పిన కేసీఆర్ ఇప్పుడు అధికారంలో ఉండి మజ్లీస్ పార్టీకి భయపడుతున్నారన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు, ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, మండల పార్టీ నాయకులు మూడెడ్ల శ్రీనివాస్, హరిప్రసాద్, తదితరులున్నారు.



వేల్పూర్‌లో ఎస్సెస్సీ మండల టాపర్లను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ ఆధ్వర్యంలో ఎస్సెస్సీ మండల టాపర్లకు సన్మానం

వేల్పూర్ : మండలంలోని వివిధ హైస్కూల్‌లలో గత సంవత్సరం ఎసెస్సీలో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను బీజేపీ ఆధ్వర్యంలో శాలువ, మెమోంట్, మోడల్‌లతో సన్మానించారు. 2016-17లో మండల టాపర్లుగా ఉత్తీర్ణత సాధించిన సుస్మిత (వేల్పూర్), శ్రీహిత్ (అంక్సాపూర్), రమ్య (కుకునూర్), మాధవి(కుకునూర్), రజనీ (కుకునూర్), స్నేహలను బీజేపీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తూ, దేశంపట్ల భక్తిభావం పెంపొందించుకుంటు, దేశ ఆచార వ్యవహారాలు, సాంస్కృతిని కాపాడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డి. శ్రీనివాస్, బట్టు లక్ష్మన్, రమేష్‌రెడ్డి, రాగిప్రభాకర్, విశ్వతేజ, నరేష్, బాస గంగాధర్, పన్నాల రాజేశ్వర్, ప్రదీప్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?


1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హా
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా
2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే
3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఊహురు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి
4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13
5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహలని డి) అదూర్ గోపాలకృష్ణన్
6. 2017లో లండన్ వేదికగా జరిగిన 'ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్' జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవింద్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్
7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9
8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ
9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే 'ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెవై)' కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన
10. 2017 నవంబరు 28న జరిగే 'ప్రపంచ భాగస్వామ్య సదస్సు'కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్
11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్
12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్
13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం 'ఈ-శక్తి' అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్
14. 'BIMSTEC'కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ
15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్
17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్
18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' సందర్భంగా 'గజయాత్ర' ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. 'ఏనుగుల దినోత్సవం' ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన 'క్యూరియాసిటీ' రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా
20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి
21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా
22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో 'ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్'ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా
23. 'భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)
24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో 'జనగణమన'కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్
25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర
26. 2017కి గాను 'ద హ్యూగో అవార్డు' పొందిన నవల 'ద ఒబిలిస్క్ గేట్' రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్
27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్
28. కుష్ఠు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన 'రూత్‌పౌ'ని ఏ దేశంలో మరో 'మదర్ థెరిసా'గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్
29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్
30. 'దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన'లో భాగంగా కేంద్రం ప్రారంభించిన 'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం
31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్
32. SATH(సస్టైనయిబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అస్సోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్
33. SATH కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్
34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం 'సంకల్ప్ సె సిద్ధి' అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం
35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా
36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)
37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను 'ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు'కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్
38. 17 దేశాలు పాల్గొన్న 'హర్ట్ ఆఫ్ ఆసియా' 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)
39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989
40. భారత్‌లో తొలిసారి 'విపత్తు నిర్వహణ సంస్థ'ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)
41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)
42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్
43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన 'టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం'లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్
44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

		13) డి	21) బి	29) డి	37) డి
1) సి	7) బి	14) డి	22) ఎ	30) సి	38) డి
2) బి	8) డి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
3) ఎ	9) సి	16) బి	24) సి	32) సి	40) ఎ
4) డి	10) డి	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
5) ఎ	11) ఎ	18) డి	26) బి	34) బి	42) సి
6) బి	12) బి	19) డి	27) బి	35) సి	43) డి
		20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బొర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అస్సోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు



18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

			19) సి	27) డి	35) సి
1) సి	7) బి	13) డి	20) బి	28) బి	36) బి
2) డి	8) సి	14) బి	21) ఎ	29) ఎ	37) బి
3) సి	9) సి	15) డి	22) బి	30) సి	38) సి
4) డి	10) డి	16) బి	23) డి	31) డి	39) డి
5) డి	11) సి	17) ఎ	24) డి	32) ఎ	40) ఎ
6) సి	12) డి	18) సి	25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

తెలంగాణ జాగృతి యువజన విభాగం కన్వీనర్ల నియామకం



జాగృతి కన్వీనర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఇందూరు: తెలంగాణ జాగృతి జిల్లా యువజన విభాగం కన్వీనర్ల నియామకం బుధవారం జాగృతి కార్యాలయంలో జరిగింది. ఎంపీ కవిత ఆదేశం మేరకు యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రెహాన్, అహ్మద్ పలువురికి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బూత్‌స్థాయి నుంచి కమిటీలు వేయాలన్నారు. ఈ నెల 23 లోగా మండల స్థాయి కమిటీలు వేయాలని కన్వీనర్లకు పిలుపునిచ్చారు. జిల్లా యువజన విభాగం కోకన్వీనర్‌గా బూస హరీష్‌యాదవ్, పీఆర్వోగా దండు శ్రీకాంత్, అర్బన్ నియోజకవర్గ కన్వీనర్‌గా నవీన్‌యాదవ్, రూరల్ నియోజకవర్గ కన్వీనర్‌గా సాయిచరణ్, బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్‌గా ఆరీఫ్, ఆర్మూర్ నియోజకవర్గ కన్వీనర్‌గా ఆజాం, బోధన్ నియోజకవర్గ కన్వీనర్‌గా దేవాను నియమించారు. అనంతరం వారికి నియామక పత్రాలు అందజేశారు. సమావేశంలో జాగృతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోమాతకు ఘనంగా అంత్యక్రియలు



గోమాతకు అంతిమయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్థులు

రుద్రూరు: మండల కేంద్రంలోని హనుమాన్ మందిరానికి చెందిన గోమాత బుధవారం విషపూరిత ఆహార పదార్థం తిని అంగడి బజార్‌లో మృతిచెందింది. గమనించిన స్థానికులు గోమాత అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. మనిషి చనిపోతే ఎలా చేస్తారో అదే మాదిరిగా గోమాతకు కొత్త బట్టలు, భజనలు చేసుకుంటూ తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు మురళి, వార్డుసభ్యులు సీతారాం, గంగాధర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

చిలుముల బ్రహ్మయ్యకు కన్నీటి వీడ్కోలు

నిజామాబాద్ కల్చరల్: మేకప్‌మ్యాన్, రంగస్థల నటుడు చిలుముల బ్రహ్మయ్య అంతిమయాత్రలో పలువురు సాహితీ, రంగస్థల కళాకారులు పాల్గొని కన్నీటి పర్యంతమయ్యారు. బుధవారం నగరంలోని గోల్‌హనుమాన్ నుంచి దివంగత బ్రహ్మయ్య అంతిమయాత్ర ప్రారంభమైంది. ఆయన పార్థివదేహాన్ని కడసారి చూసేందుకు పలువురు కవులు, కళాకారులు, రచయితలు, మేకప్‌మ్యాన్‌లు, రంగస్థల కళాకారులు తరలివచ్చారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన లేనిలోటు సాహితీ రంగానికి తీరనిదన్నారు. మానిక్‌భవన్ పాఠశాలలో కళారంగ అభివృద్ధి, స్కౌట్ టీచర్‌గా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. మానిక్‌భవన్ పాఠశాల అధ్యక్షుడు మోటూరి మురళీగుప్త, హరిదా రచయితల సంఘం ప్రతినిధులు, రంగస్థల కళాకారులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకుల తిప్పలు తీరేదెన్నడో!?

● చాకిరీ ఎక్కువ.. ఆదాయం తక్కువ.. ● మూడు నెలలుగా అందని బిల్లులు ● ఆర్థిక ఇబ్బందుల్లో కార్మికులు

జర దేఖో..



బాలికల పాఠశాల ఆవరణలో వంటచేస్తున్న నిర్వాహకులు



బాలుర పాఠశాలలో రేకుల షెడ్డు కింద వంట చేస్తున్న దృశ్యం

రుద్రూరు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం ఇటీవలే మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టింది. అయితే అందుకు అవసరమయ్యే కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైంది. మూడు నెలలుగా బిల్లులు రాకపోవడంతో నిర్వాహకులు సొంత డబ్బులు, అప్పులు చేసి మరీ సరుకులను తీసుకువస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు భోజనం విషయంలో ఏ లోటూ రానీయకుండా నిర్వాహకులు చూసుకుంటున్నారు. అయితే విద్యార్థులకు ఏ లోటూ రాకుండా చూసుకునే బాధ్యత తమదేనంటూ ప్రచారం చేస్తున్న ప్రభుత్వం ఈ భారాన్ని కార్మికుల నెత్తిన పెడుతోంది. ఇలా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో వేల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మధ్యాహ్న భోజన పథకం తీవ్ర ఒడిదుడుకుల మధ్య కొనసాగుతుంది. నిర్వాహకుల సమస్యలను పట్టించుకునే నాథుడే కరువవుతున్నాడు. దీంతోపాటు ప్రతి వారంలో రెండుసార్లు గుడ్లు వడ్డించాలనే నిబంధన విధించి తమను వేధింపులకు గురిచేస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఆంధ్రజ్యోతి కథనం..

నెలంతా కష్టపడి విద్యార్థులకు భోజనం వండిపెడితే వారికి వచ్చేది వెయ్యి రూపాయలు మాత్రమే. హైస్కూల్ విద్యార్థులకు 25 వేల నుంచి 30వేల రూపాయల వరకు, ప్రైమరీ పాఠశాలల విద్యార్థులకు 10వేల నుంచి 15 వేల రూపాయల వరకు ప్రతి నెలా పెట్టుబడి పెడుతున్నాం. ప్రభుత్వం నుంచి బిల్లులు విడుదల కాకపోవడంతో అప్పు తీసుకువచ్చి వండిపెడుతుండడంతో ఈ డబ్బులకు వడ్డీలు పెరుగుతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుద్రూరు మండలంలో నాలుగు ఉన్నత పాఠశాలలు, ఏడు ప్రాథమికోన్నత పాఠశాలలు, పదమూడు ప్రాథమిక పాఠశాలలున్నాయి. వీటన్నింటిలో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్నప్పటికీ, కొన్నిచోట్ల వంటగదులు లేకపోవడం, ఉన్న వంట గదులు చిన్నవిగా ఉండడంతో పాఠశాల ఆవరణలోనే వంటలు చేయాల్సివస్తుంది. రుద్రూరు మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం హైస్కూల్‌లో వంటగది లేదు. దీంతో ఆ పాఠశాలలోని ఒక గదిలో వంటలు నిర్వహిస్తున్నారు. అలాగే మండలంలోని బాలికల పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాలలో వంటగదులున్నప్పటికీ చిన్నవిగా ఉండటంతో, అందులో వంట చేయడం కష్టంగా మారుతుంది. దీంతో పాఠశాల ఆవరణలోనే వంటలు చేస్తున్నారు. ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులు సైకిళ్లను పెట్టుకునే రేకుల షెడ్డులోనే వంటలు జరుగుతున్నాయి. ఇలా మండలంలోని ఆయా పాఠశాలల్లో వంటగదులు చిన్నవిగా ఉండటంతో ఈ పరిస్థితి ఏర్పడిందని నిర్వాహకులు చెబుతున్నారు.



రుద్రూరు బాలుర పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న వంటగది

● కనీస సౌకర్యాలు కరువు..

రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన నిర్వహణకు ప్రతి పాఠశాలలో వంటగది నిర్మాణంతోపాటు గ్యాస్ సరఫరా చేస్తామని చెప్పినా, ఆచరణలో మాత్రం పూర్తిగా విఫలమైంది. నాలుగేళ్ల తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు వంటచేసి, వడ్డించిన రోజులున్నాయని కార్మికులు అంటున్నారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి, న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనావుంది.

సబ్సిడీ గ్యాస్ అందించాలి



ప్రభుత్వం మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను అందించాలి. గత మూడు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మార్కెట్లో కూరగాయల ధరలు అధికంగా ఉండటంతో మాపై భారం అధికమవుతుంది. నెలనెలా బిల్లులు అందిస్తే మంచిది. కుటుంబంలో ముగ్గురం ఇక్కడే పనిచేస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చే వెయ్యి రూపాయలు ఏమాత్రం సరిపోవడం లేదు. వెంటనే ప్రభుత్వం మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

-లక్ష్మి, మధ్యాహ్న భోజన ఏజన్సీ కార్మికురాలు, రుద్రూరు

వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

● శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, సీపీ, జేసీ

నిజామాబాద్ అర్బన్: జిల్లాలో వినాయకచవితి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు అందరూ సహకరించాలని కలెక్టర్ యోగితారాణా పిలుపునిచ్చారు. స్థానిక ప్రగతిభవన్‌లో బుధవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం గంగా జమున తహజిబ్‌గా నిలుస్తుందని, అదేవిధంగా జిల్లాలో శాంతి సామరస్యంతో పండుగ జరుపుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా అందరూ ఆనందోత్సాహాలతో మెలగాలని, గణేష్ విగ్రహాల ఏర్పాటు సమయంలో ఖచ్చితంగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. విద్యుత్ తాత్కాలిక కనెక్షన్ కోసం డీడీలను చెల్లించాలన్నారు. అక్రమంగా విద్యుత్ వాడవద్దని, ఎవరైనా దొంగతనంగా తాత్కాలిక కనెక్షన్ తీసుకున్న పక్షంలో విద్యుత్ ప్రమాదాలు జరిగితే ఇన్సూరెన్స్ క్లెయిమ్ వర్తించదన్నారు. శాంతికమిటీ సమావేశాలను మండల, డివిజన్ స్థాయిల్లో నిర్వహిస్తామన్నారు. పోలీస్ కమిషనర్ కార్తికేయ మాట్లాడుతూ, వినాయక చవితి పండుగ నిర్వహణకు పోలీస్ శాఖ అప్రమత్తంగానుందన్నారు. గణేష్ విగ్రహాల ఏర్పాట్లలో పోటీతత్వం కూడదని, పట్టణంలో ఇతర ప్రాంతాల్లో ఏర్పాటుచేసే విగ్రహాల సైజు, నిమజ్జనం సమయంలో ఎంతమంది ర్యాలీలో పాల్గొంటారనే విషయాన్ని రిజిస్ట్రేషన్ సమయంలో నమోదు చేయాలన్నారు. విగ్రహాల ఏర్పాటు అనంతరం రాత్రి సమయంలో కాపలా ఉండేలా చూసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దన్నారు. డీజేలకు అనుమతి లేదని, వాటిని ఏర్పాటుచేస్తే కేసులు నమోదుచేస్తామన్నారు. గణేష్ మండళ్ల సమీపంలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేస్తామన్నారు. 5వ తేదీన గణేష్ నిమజ్జనం, 6న జెండా జాతర నిర్వహించనున్నట్లు గణేష్ మండలి ప్రతినిధులు తెలిపారు. రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని, రథయాత్ర తిరిగే సమయంలో మంచినీటి వసతి, పారిశుధ్యం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని నిర్వాహకులు కోరారు. భక్తులు భక్తిపాటలతో వెళ్లాలని, ఇతర కులాలకు వ్యతిరేకంగా నినాదాలు, ర్యాలీలు చేపట్టవద్దని సీపీ కోరారు. నమాజు సమయంలో మైకులు పెట్టకుండా చూడాలని మైనార్టీ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో జేసీ రవీందర్‌రెడ్డి, ఇన్‌చార్జి డీఆర్వో రమేష్, ఆర్డీవోలు శ్రీనివాస్, వినోద్‌కుమార్, ఆర్మూర్, నిజామాబాద్ ఏసీపీలు, గణేష్ మండళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు/సంవత్సర చందాదారులుగా చేరాలనుకుంటూన్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు.
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

నిజామాబాద్ II : 9502345035 | బోధన్ : 9491188501
ఆర్మూర్ : 9908521686 | ఏ.సి.ఓ : 9985411198
అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11454
: 08461 - 245304

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్
99854 11451

ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తు తేదీ పొడగింపు

నిజామాబాద్ అర్బన్: బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఐసీఐసీఐ అకాడమీ నిర్వహించే ఉచిత ఉద్యోగ నైపుణ్య శిక్షణకు దరఖాస్తు తేదీని పొడగించినట్లు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ విమలాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ట్యాలీ, సీసీటీవీ, ఫైర్ అలారం, మార్కెటింగ్, మెకానిక్, తదితర ఉద్యోగాలకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన బీసీ నిరుద్యోగ యువత జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లోగల బీసీ స్టడీ సర్కిల్‌లో ఈ నెల 18లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఉచిత వసతితో పాటు ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు ఉంటాయని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేటి నుంచి మీజిల్స్, రుబెల్లా టీకాలు

◆ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకట్

పెద్దబజార్: ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా వ్యాదులను నివారించేందుకు జిల్లా వ్యాప్తంగా ఈ నెల 17 నుంచి 25వరకు ఈ టీకాలను ఇస్తున్నామని దీనిని ప్రతీ పిల్లవాడికి తల్లిదండ్రులు ఇప్పించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకట్ పేర్కొన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని పాత డీఎంహెచ్ వో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లాకు విడిగా టీకాలు వేయించిన ప్రస్తుతం మీజిల్స్, రుబెల్లా టీకా వేయించాల్సిందేనన్నారు. నిజామాబాద్ జిల్లాలో 16,25,323 మంది జనాభా ఉన్నారని ఇందులో 9నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలు 4,16,615 మంది ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలో రెవెన్యూ డివిజన్స్ 3 ఉండగా బోధన్, నిజామాబాద్, ఆర్మూర్ 27 మండలాల కార్పొరేషన్ ఒకటి ఉందన్నారు. అలాగే గ్రామ పంచాయతీలు 393, గ్రామాలు 4450 ఉన్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా 41హెల్త్ ఫెసిలిటీ సబ్ సెంటర్‌లు 270, ఏఎన్ఎం సెంటర్‌లు 412 ఉండగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు 1744 ఉన్నాయన్నారు. ఆశ వర్కర్స్ 1244, ఎఈడబ్ల్యుసి 1500 మంది వరకు ఉన్నారని వీరందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి ముందు తట్టు, రుబెల్లా టీకాపై కలెక్టరేట్ నుంచి గాంధీచౌక్, గాంధీచౌక్ నుంచి పాత డీఎంహెచ్‌వో కార్యాలయం వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ యోగితారాణా, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకట్, డిఈవో రాజేశ్, డాక్టర్ శిరీష, డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ రాంచందర్, కార్యదర్శి ఆంజనేయులు, డీఎంహెచ్‌వో, సిబ్బంది భూమన్న, గంగాధర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్


పాల్గొన్న కలెక్టర్


ధర్మపురిలో జిల్లా కాంగ్రెస్ నాయకులతో గడుగు

తమిళనాడు పర్యటనలో గడుగు

నిజామాబాద్ అర్బన్: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ తమిళనాడు రాష్ట్రంలోని ధర్మపురి జిల్లాలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఏఐసీసీ గడుగును ధర్మపురి జిల్లా రిటర్నింగ్ అధికారిగా నియమించింది. ఈ మేరకు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాల్లో పాల్గొన్న ఆయన బుధవారం జిల్లా బ్లాక్ కాంగ్రెస్ నాయకులతో సమావేశమయ్యారు. జిల్లాలో పార్టీ పరిస్థితి పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై పార్టీ నేతలతో సమావేశంలో చర్చించారు. మరో నాలుగు రోజుల పాటు ఆయన అక్కడే ఉండి పార్టీ వివిధ స్థాయి నాయకులతో మాట్లాడుతారు.

19, 20 తేదీల్లో ఐఎఫ్‌టీయూ శిక్షణను విజయవంతం చేయాలి: ఐఎఫ్‌టీయూ

పెద్దబజార్: భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో గల మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 19, 20 తేదిల్లో ఉంటుందని ఐఎఫ్‌టీయూ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎల్‌బీ రవికుమార్, ఎం.శివకుమార్ తెలిపారు. కార్మికుల హక్కుల అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని చట్టాల సవరణ వల్ల కార్మిక బ్రతుకులు దుర్భరంగా మారాయన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో కేంద్ర ప్రభుత్వ విధానాలు, కార్మిక చట్టాలపై చర్యలు ఉంటాయన్నారు. గ్రామీణ సేవక్ యూనియన్ సమ్మె చేస్తుందని డాక్ సేవకులను వెట్టిచాకిరిగా పనులు చేయించకుంటు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్ని వారి ద్వారా అమలు చేయిస్తున్నారని అన్నారు. చాలిచాలని జీతం పని గంటల లెక్క లేకుండా సర్వీసు చేయించుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్ కార్మికులు ఇచ్చిన హామీ అమలు చేయడం లేదని రెగ్యూలర్ ఉద్యోగుల జీతాలు లక్షలు లక్షలు పెంచుతున్న కార్మికులు కనీస వేతనాలు పెంచకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ నెల 19, 20 తేదీల్లో జరిగే రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

నేడు టీఆర్‌ఎస్‌కేవీ జిల్లా సదస్సు


మాట్లాడుతున్న విజయలక్ష్మీ

ఇందూరు: రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలను నియోజకవర్గాల వారీగా విస్తృత ప్రచారం చేయడానికి ఈ నెల 18న జిల్లాస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని టీఆర్‌ఎస్‌కేవీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మీ తెలిపారు. బుధవారం నగరశివారులోని టీఆర్‌ఎస్‌కేవీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్య కార్యకర్తల సమావేశానికి టీఆర్‌ఎస్‌కేవీ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల కమిటీల ఏర్పాటు అవగాహన సదస్సుల నిర్వహణ తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. ఈ సమావేశంలో కిరణ్‌కుమార్, సత్యనారాయణ, జానీబాయి, యాదగిరి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు జరిగే రైతు సదస్సును విజయవంతం చేయండి

• సింగూరు నీరు ఇందూరు హక్కు: సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

పెద్దబజార్: ఈ నెల 18న సింగూర్ నీటి విడుదలకు జరిగే రైతు సదస్సు విజయవంతం చేయాలని సీ పీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 18న నగరంలోని కోటగల్లిలో గల ఎన్ఆర్ భవన్‌లో రైతు స దస్సు నిర్వహి స్తున్నామన్నారు. ఈ రైతు సదస్సును విజ యవంతం చేయాలని ఆయకట్ల రైతులు అధిక సంఖ్య లో హాజరుకావాలని కోరారు. వర్షాకాలం ప్రారంభమై రెండున్నర నెలలు అవుతున్న తగినంత వర్షాలు పడలే వు. జిల్లా పంట వర్షపాతం నమోదు కాలేదు. వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడిన ఇద్దరి అరెస్టు


ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన దృశ్యం

సుభాష్‌నగర్: విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు విజిలెన్స్ అండ్ ఎపిటిఎస్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ శివరాం తెలిపారు. బుధవారం నగరంలోని పవర్‌హౌజ్ కార్యాలయ ఆవరణలోని విజిలెన్స్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాలో తరచూ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న నూనావత్ రాజు, పల్లెగడ్డ తండా గ్రామం నందివాడ, మండలం తాడ్వాయి. బానోత్ సారియా అదే గ్రామానికి చెందిన ఇద్దరు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ పట్టుబడగా వారిపై ఎలక్ట్రిసిటీ యాక్ట్‌సెక్షన్ 135 కిందా కేసు నమోదుచేసి అరెస్టు చేశామని నిజామాబాద్ జిల్లా సెషన్స్ జడ్జీ ముందు హాజరుపర్చడమైనదని వీరికి 14 రోజుల రిమాండ్ విధించడమైనదని తెలిపారు.

డిపో-1 ఎదుట ఎంప్లాయీస్ యూనియన్ ధర్నా



ధర్నా చేస్తున్న ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

సుభాష్‌నగర్: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ డిపో-1 ఎదుట బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జివి. చారి, సాయిలు మాట్లాడుతూ సకల జనుల సమ్మెకాలానికి వేతనాలు చెల్లించాలని వేత సవరణ వెంటనే అమలు చేయాలని అద్దె బస్సులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.అబ్బయ్య, సాయిప్రసాద్, జేఎస్ రావు, సత్తయ్య, నారాయణ, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

20న పీఎఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ ర్యాలీ

పెద్దబజార్: 20న పీఎఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ జాతీయ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య నిర్వహించే ర్యాలీలో 2004 తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన వారందరూ పాల్గొనాలని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నరేందర్ అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్‌లో రిజర్వేషన్ బిసి ఉద్యోగులకు అడ్డుగా ఉన్న క్రిమిలియర్ ఎత్తి వేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలు ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ బీసీ ఉద్యోగులకు ఉన్న క్రిమిలీయర్ ఎత్తి వేయాలని దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని తేవాలని నరేంద్రమోదీకి వినతిపత్రం అందజేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రమేశ్ గౌడ్, నరసింహులుగౌడ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మానవతా సదన్‌కు విరాళాల వెల్లువ

నిజామాబాద్ అర్బన్: కలెక్టర్ యోగితా రాణా మానస పుత్రిక డిచ్‌పల్లి మానవతా సదన్‌కు జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, అధికారులు, ఉద్యోగులు స్వచ్ఛందంగా విరాళాలు అందజేస్తున్నారు. మంగళ, బుధవారాల్లో సుమారు రూ.2లక్షలు దాతలు విరాళాలు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాంఘిక సంక్షేమం శాఖ అధికారులు, సిబ్బంది రూ.67వేల 500, ఆఫీసర్స్ క్లబ్ సభ్యులు 25 వేలు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్వచ్ఛంద సంస్థ 11వేల విలువజేసే చెక్కులను కలెక్టర్‌కు అందజేశారు. బుధవారం నవ్యభారతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ రూ.51వేల 116, జాయింట్ కలెక్టర్ 11వేలు, విజయ్ స్కూల్ యజమాని అమృతలత 50వేలు అందజేశారు. రెండు రోజుల్లో 2లక్షల 15 వేల 616 రూపాయలను మానవత సదన్ సొసైటీలో జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సొసైటీకి అవసరమైన ఖర్చులు జిల్లాకు ఏ కలెక్టర్ వచ్చిన ఆ కలెక్టర్ వ్యవహారాలు నడపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

రెవెన్యూ మ్యాగజిన్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

నిజామాబాద్ అర్బన్: రెవెన్యూ శాఖకు సంబంధించిన మ్యాగజిన్‌ను బుధవారం కలెక్టర్ యోగితారాణా తన చాంబర్‌లో ఆవిష్కరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన వివరాలను ఈ మ్యాగజిన్ ద్వారా ప్రచురిస్తారు. ఈ కార్యక్రమంలో సీపీ కార్తికేయ, తహశీల్దార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేందర్, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యప్రకాశ్, అసోసియేట్ అధ్యక్షుడు రమణారెడ్డి, ఆర్డీవో వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


రెవెన్యూ మ్యాగజైన్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నారాయణపేట్‌లో శ్మశాన వాటిక నిర్మాణానికి భూమిపూజ

జక్రాన్‌పల్లి: మండలంలోని నారాయణపేట్ గ్రామంలో బుధవారం శ్మశానవాటిక నిర్మాణానికి మాజీ డీసీ ఎంఎస్ చైర్మన్.ఎం.సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ కె.అనంత్‌రెడ్డి భూమిపూజ చేశారు. రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ మంజూరు చేసిన రూ.4లక్షల 50వేలతో శ్మశాన వాటిక నిర్మాణం పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి సర్పంచ్ బాయిసాయన్న, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు కిషన్‌నాయక్, చిన్న సాయిరెడ్డి, రబ్బ వెంకట్, చిన్నారెడ్డి, యాటాలం సాయన్న, రాజేందర్, సంతోష్ నాయక్, ముత్యంరెడ్డి, వీడీసీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

మొక్కలు నాటే లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేస్తాం



ధర్మారెడ్డి, ఏపీవో, జక్రాన్‌పల్లి

ఆంధ్రజ్యోతి: మండలంలో ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు?

ఏపీవో: మండలంలోని 15 గ్రామాల్లో కలిపి 7లక్షల 11వేల మొక్కలను నాటాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని మొక్కలు నాటే లక్ష్యం ఉంది? లక్ష్యాన్ని పూర్తిచేస్తారా?

ఏపీవో: మండలంలోని 15 గ్రామాల్లో కలిపి 7లక్షల 90వేల మొక్కలు నాటే లక్ష్యం ఉండగా ఇప్పటివరకు 7లక్షల 11 వేల మొక్కలు నాటాం. ఇంకా 80 వేల మొక్కలను నాటి లక్ష్యాన్ని పూర్తిచేస్తాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎంతమంది కూలీలు పనిచేస్తున్నారు? ఎన్ని జాబ్ కార్డులు ఉన్నాయి? కొత్తగా ఎన్ని జాబ్ కార్డులు మంజూరయ్యాయి?

ఏపీవో: మండలంలోని 15 గ్రామాల్లో కలిపి 11వేల 860 జాబ్‌కార్డులు ఉండగా ఈ ఏడాదిలో 7వేల 630 మంది కూలీలు పనిచేస్తున్నారు. కొత్తగా 87 జాబ్‌కార్డులు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి: మండలంలో ప్రస్తుతం కూలీలు ఏ పనులు చేస్తున్నారు?

ఏపీవో: ఈజీఎస్ కింద హరితహారం మొక్కలు నాటేందుకు గుంతలు తీసే పనులు చేస్తున్నారు. తీసిన గుంతలలో మొక్కలు నాటుతున్నారు. ఐహెచ్ఎల్, పాం పౌండ్స్ పనులు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ఈ ఏడాదిలో ఉపాధి హామీ కూలీలు ఎన్ని రకాల పనులు చేస్తున్నారు?

ఏపీవో: మండలంలోని 15 గ్రామాల్లో కలిపి కందకాలు, పంట పొలాలకు వెళ్లే రోడ్ల పనులు, పాంపౌండ్స్, సోపిట్స్, కంపోస్ట్ గుంతలు, పంట కాలువలతో కలిపి 15 రకాల పనులను ఉపాధి హామీ కూలీలు చేస్తున్నారు. - జక్రాన్‌పల్లి

ఆదర్శ పాఠశాలలో బాలికల వసతి గృహం ప్రారంభమెప్పుడో?


◆ బాలికలకు తప్పని ఇబ్బందులు◆ పట్టించుకోని అధికారులు



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బాలికల వసతిగృహం భవనం

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బాలికలు హాస్టల్‌లో ఉండి చదువుకోవడానికి వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు ఈ బాలికల వసతిగృహం భవనం పనులు పూర్తయ్యే దశలోకి చేరాయి. ప్రస్తుతం ఈ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ఈ భవనానికి చిన్నచిన్న పనులు చేపట్టవల్సి ఉంది. 5 ఆగస్టు 2015న ఈ బాలికల వసతిగృహం భవన నిర్మాణానికి ఎంపీ కవిత, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఎంతో ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఈ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. కోటి 28లక్షల రూపాయలతో ఈ బాలికల వసతిగృహం భవనం పనులు చేపట్టారు. ఈ వసతి గృహంలో 9, 10, ఇంటర్మీడియెట్ బాలికలు ఆదర్శ పాఠశాలలో చదువుకొని బాలికల వసతిగృహంలో ఉండటానికి ఈ వసతిగృహాన్ని నిర్మించారు. ఇదివరకు బాలికలకు వసతిగృహం లేక విద్యార్థినులు నానా ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం బాలికల కోసం ఆదర్శ పాఠశాలలో నిర్మించిన బాలికల వసతిగృహం పనులు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ఈ భవనాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారోనని విద్యార్థినులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ బాలికల వసతిగృహానికి ప్రారంభోత్సవం చేసి ఈ వసతిగృహంలో బాలికలు చదువుకొని ఉండేలా చూడాలని విద్యార్థినులు కోరుతున్నారు.

ధర్పల్లి ఎస్సైగా సురేష్



ధర్పల్లి: ధర్పల్లి పోలీస్ స్టేషన్‌లో అటాచ్డ్ ఎస్సైగా సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై మురళి వీఆర్‌లోకి వెళ్లగా సురేష్ బాధ్యతలు స్వీకరించారు. జిల్లాకేంద్రంలో ఎస్‌బీ ఎస్సైగా పనిచేసిన సురేష్ ప్రస్తుతం ధర్పల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.

జక్రాన్‌పల్లి మండలానికి నిధులు మంజూరు చేసిన డీఎస్

జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎం.సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ కె.అనంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం నారాయణపేట్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. నారాయణపేట్ గ్రామానికి శ్మశాన వాటిక కోసం 4లక్షల 50వేలు, లక్ష్మాపూర్‌లో కల్యాణ మండపానికి 10లక్షలు, తొర్లికొండలో సీసీ రోడ్డుకు 4లక్షలు, మునిపల్లిలో సీసీ రోడ్డుకు 10లక్షలు, లక్ష్మాపూర్‌లో సీసీ రోడ్డు 10లక్షలు, కేశ్‌పల్లిలో సీసీ రోడ్డుకు 10లక్షలు, పడకల్‌లో సీసీ రోడ్డుకు 10లక్షలు, కొలిప్యాక్‌లో సీసీ రోడ్డుకు 10లక్షలు రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ నిధులు మంజూరు చేశారని వారు తెలిపారు. భారీగా నిధులు మంజూరు చేసిన డి.శ్రీనివాస్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల సాధన కోసం పోస్టల్ సిబ్బంది ధర్నా



డిచ్‌పల్లిలో ధర్నా చేస్తున్న పోస్టల్ సిబ్బంది

డిచ్‌పల్లి: మండల పరిధిలోని 17 గ్రామాల బ్రాంచ్ పోస్టుమాస్టర్లు సమస్యల సాధన కోసం పోస్టల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి బుధవారం బైఠాయించారు. తమకు 8గంటల పని కల్పించాలని, సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఏజీడీ ఎస్‌యూ విధించిన సవరణను కమిటీ అమలు చేయాలని ఢిల్లీ, మద్రాస్ బెంచ్‌లు విధించిన తీర్పు ప్రకారమే పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సంఘ సభ్యులు అశోక్ వర్ధన్, నర్సారెడ్డి, పండరినాథ్, చరణ్ సింగ్ పాల్గొన్నారు.

ధర్పల్లిలో..

ధర్పల్లి: గ్రామీణ తపాల ఉద్యోగులు బుధవారం నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. మండలంలో గల సబ్ పోస్టు కార్యాలయంలో విధులకు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు నరహరి మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేపట్టారు. ఈ ధర్నాలో అశోక్, సంతోష్, లక్ష్మీనర్సయ్య, శ్రీకాంత్, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌కు సన్మానం



మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

డిచ్‌పల్లి: నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌కు లాచారి దివ్యదినేష్‌ను బుధవారం డిచ్‌పల్లి మండలంలోని నడిపల్లి సర్పంచ్ అంజయ్య, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దివ్య రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ సతీష్‌రావు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు శ్యామ్ రావు, వీడీసీ కమిటీ ప్రతినిధులు రవి, గంగారాం, రాజేందర్ ఉన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న ఎంఈవోకు సన్మానం

జక్రాన్‌పల్లి: జిల్లా స్థాయి ఉత్తమ ఎంఈవోగా ఎంపికై స్వాతంత్ర్య దినోత్సవం రోజున కలెక్టర్ యోగితారాణా, మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. జక్రాన్‌పల్లి ఎంఈవో శ్రీనివాస్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. బుధవారం జక్రాన్‌పల్లి హైస్కూల్‌లో ఎంఈవో శ్రీనివాస్‌ను శాలువ, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం వేము లనాగభూషణం, ఉపాధ్యాయులు జగదీశ్వర్, సదాశివ్, రవి, ఓం ప్రకాశ్, ఎస్‌కే మదర్, సంతోష్‌కుమార్, శ్రీనివాస్, బాలగంగాధర్, సుధాకర్, సీఆర్‌పీ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

'మీజిల్స్ - రుబెల్లా వ్యాధి నివారణ టీకాలను పిల్లలకు వేయించాలి'

సిరికొండ: గురువారం నుంచి సెప్టెంబర్ 25 వరకు జరిగే కార్యక్రమంలో 9నెలలు నిండిన పిల్లల నుండి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ మీజిల్స్ - రుబెల్లా వ్యాధి నివారణ టీకాలను ఇచ్చితంగా వేయించాలని కోరుతూ సిరికొండలో బుధవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రాణాంతక వ్యాధుల నుండి తమ పిల్లలను కాపాడు కోవడానికి తల్లి దండ్రులు టీకాలను వేయించాలని సత్యశోధక్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ఆర్. నర్సయ్య కోరారు. ర్యాలీలో ఉపాధ్యాయులు సాహెబ్‌రావు, సతీష్, అనిల్, రాజు, రాంమోహన్, విజయ్, శ్రీధర్ పాల్గొన్నారు.

'సర్దాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహిస్తాం'

ధర్పల్లి: సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మండల గౌడ సంఘం అధ్యక్షుడు సురేందర్‌గౌడ్ తెలిపారు. బుధవారం మండలకేంద్రంలో గౌడ సంఘంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 18న సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నిధులు సమకూరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాగౌడ్, దిగంబర్ గౌడ్, నారాయణగౌడ్, సదానందగౌడ్, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై ఇంటింటి సర్వే

మోపాల్: మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్మించుకున్న మరుగుదొడ్లను మండల స్థాయి అధికారులు బుధవారం ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించారు. మండలంలోని ముదక్‌పల్లి గ్రామంలో ఎంపీడీవో సంజీవ్‌కుమార్, మండల విస్తీర్ణ అధికారి సుబ్రహ్మణ్యంతో పాటు గ్రామస్థాయి అధికారులు ఇంటింటికి సర్వే నిర్వహించారు. మరుగుదొడ్లు నిర్మించుకోని వారికి నిర్మించుకునే విధంగా ప్రోత్సహించారు. గ్రామానికి మంజూరైన మరుగుదొడ్లను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని సూచించారు. మరుగుదొడ్లను నిర్మించు కున్నా కొందరికి డబ్బులు రాకపోవడంతో అధికారులతో వాపోయారు.

కేర్‌టేకర్‌ను సన్మానించిన కలెక్టర్

డిచ్‌పల్లి: డిచ్‌పల్లిలోని మానవతా సదన్ నిర్వహణ బాధ్యతలు చూసే కేర్ టేకర్ రమేష్‌ను బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో కలెక్టర్ యోగితారాణా ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. గడిచిన రెండేళ్ల కాలంలో అనాథ చిన్నారుల పట్ల రమేష్ చూపిన ప్రేమ అభిమానాలు విద్యార్థుల పట్ల ఎంతో నచ్చాయని కలెక్టర్ ఈ సందర్భంగా రమేష్‌కు ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్, జేసీ రవీందర్‌రెడ్డి, ఏడో బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, తదితరులు ఉన్నారు. తనకు హైదరాబాద్ కలెక్టర్‌గా బదిలీ అయిన కారణంగా సదన్ విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపాలని ఆమె సదన్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల పట్ల స్నేహపూర్వకంగా ఉంటూ ఏదైనా అవసరాలు ఉంటే తనకు నేరుగా ఫోన్ ద్వారా అందజేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు కేర్ టేకర్ రమేష్ 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు.

ఎమ్మెల్సీని కలిసిన మున్నూరు కాపు నాయకులు

మోపాల్: ఎమ్మెల్సీ ఆకుల లలితను బుధవారం బోర్గాం(పి) మున్నూరుకాపు కళ్యాణమండపం ప్రతినిధులు కలిశారు. కల్యాణమండపానికి 5లక్షల నిధులు మంజూరు చేయాలని కోరడంతో ఆమె వెంటనే మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ ఆకుల లలిత ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమెను కళ్యాణమండప సంఘ ప్రతినిధులు సాయిరెడ్డి, సంతోష్, గంగారాం, కృతజ్ఞతలు తెలిపారు.



ఎమ్మెల్సీ లలితను కలిసిన మున్నూరుకాపు సంఘ నాయకులు

నియోజకవర్గ జాగృతి కన్వీనర్‌గా సాయిచరణ్

సిరికొండ : యువ జాగృతి రూరల్ నియోజక వర్గ కన్వీనర్‌గా రెండో సారి మల్లెల సాయిచరణ్‌ను నియమిస్తూ జిల్లా కన్వీనర్ రేహాన్ నియామకపు పత్రాన్ని బుధవారం అందజేశారు. సిరికొండకు చెందిన మల్లెల సాయిచరణ్ రెండేళ్లుగా జాగృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించడం పట్ల సాయిచరణ్ ఎంపీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు.

పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా లక్ష్మణ్

సిరికొండ : పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా చీమన్‌పల్లిలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న టి.లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా పనిచేస్తాననన్నారు.

కలిగోట్‌లో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

జక్రాన్‌పల్లి: కలిగోట్ గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ తలారి గంగాధర్ ప్రారంభించారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మంజూరు చేసిన రూ.8లక్షల నిధులతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కొలిప్యాక్ సింగిల్ విండో చైర్మన్ ఆత్మకూరి నర్సయ్య, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, వీడీసీ సభ్యు లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హలో..హలో.. బోధన్ అధికారుల ఫోన్ నెంబర్లు

సబ్‌కలెక్టర్	9491036893	కమిషనర్	9849905925	ఎంఈవో	9849117524
డీఎస్పీ	9440795406	పట్టణ సీఐ	9440795430	ఏవో	8886613139
		రూరల్ సీఐ	9440795412		
తహసీల్దార్	9491036917	ట్రాన్స్‌కో ఏడీఈ	9440811803	ఐకేపీ ఏపీఎం	8790990147
ఎంపీడీవో	9849900110	ఏడీఏ	8886612720	ఉపాధి ఏపీవో	8790001800

ఇంటర్వ్యూ

ఖాతాదారులకు మెరుగైన సేవలు



దుర్గాప్రసాద్, మేనేజర్, హెచ్‌డీఎఫ్‌సీ, బోధన్

ఆంధ్రజ్యోతి: మీ బ్యాంకు ద్వారా ఏయే రుణాలను అందిస్తారు?

మేనేజర్: మా బ్యాంకు ద్వారా గృహ, పంట రుణాలు, మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు, వాహన రుణాలు అందించడం జరుగుతుంది. లబ్ధిదారులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకరించాలి.

ఆంధ్రజ్యోతి: ఖాతాదారులకు ఎలాంటి సేవలను అందిస్తున్నారు?

మేనేజర్: ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషిచేస్తున్నాం. ఆన్‌లైన్ నగదు బదిలీలు, మొబైల్ ద్వారా అకౌంట్ వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. మొబైల్ ద్వారా ఖాతాదారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం బ్యాంకులో నోట్ల కొరత ఏమైనా ఉందా?

మేనేజర్: ప్రస్తుతం మా బ్యాంకులో నగదు కొరత ఏమీ లేదు. వినియోగదారులకు సరిపడా నిధులను అందించడం జరుగుతుంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నగదు లావాదేవీలు జరుపుకునేలా చూస్తున్నాం.

\- బోధన్ రూరల్

లెన్స్‌స్టోరీ

పారిశుధ్యాన్ని మెరుగుపర్చరూ..



పేరుకుపోయిన చెత్తా, చెదారం

బోధన్ పట్టణం రాకాసిపేట ప్రాంతంలోనున్న కాలనీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఇంటింటి చెత్తసేకరణలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కాలనీల్లో చెత్తా, చెదారం పేరుకుపోతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

\- బోధన్ టౌన్

రెంజల్ ఇన్‌చార్జి ఎస్‌ఐగా ప్రభాకర్

రెంజల్: రెంజల్ ఇన్‌చార్జి ఎస్‌ఐగా ప్రభాకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. బోధన్ రూరల్ ఎస్‌ఐ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. మండలంలో శాంతిభద్రతల అదుపునకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

'తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను ప్రతి చిన్నారికీ వేయించాలి'



అవగాహన ర్యాలీలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

బోధన్ టౌన్/రూరల్: తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను ప్రతి చిన్నారికీ వేయించేలా వైద్య, ఆరోగ్య సిబ్బంది కృషిచేయాలని సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. తన కార్యాలయం నుంచి బుధవారం వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది చేపట్టిన అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తొమ్మిది నెలల నుంచి పదిహేనేళ్లలోపు చిన్నారులకు ఈ టీకాలను వేయించాలన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ బోధన్ ఏకచక్ర ఆధ్వర్యంలో కూడా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. మండలంలోని సాలూర తదితర గ్రామాల్లో పీహెచ్‌సీ వైద్యురాలు అంబిక ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ గంగాధర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విద్య, వైద్యసిబ్బంది నిర్మల, ఐసీడీఎస్ సీడీపీవో లలితకుమారి, దంతవైద్యనిపుణులు శ్రీకాంత్‌దేశాయ్, నాయకులు బాబర్, హబీబ్‌ఖాన్ పాల్గొన్నారు.

రుద్రూరు: మండలంలో ఈ నెల 17నుంచి వచ్చే నెల 25వ తేదీ వరకు నిర్వహించనున్న తట్టు, రుబెల్లా టీకాలపై బుధవారం అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. గ్రామస్థులకు వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. తొమ్మిది నెలల నుంచి పదిహేనేళ్లలోపు పిల్లలకు వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు సునీత, పద్మ, ప్రతిమ, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండలంలోని జానకంపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తొమ్మిది నెలల నుంచి పదిహేనేళ్లలోపు చిన్నారులకు వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎంఈవో సత్యనారాయణ, సర్పంచ్ దశరథ్, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటగిరి: మండలంలోని కోటగిరి, పొతంగల్‌లో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధి నివారణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్వేత మాట్లాడుతూ, గురువారం నుంచి వచ్చే నెల 25వ తేదీ వరకు తొమ్మిది నెలల నుంచి పదిహేనేళ్లలోపు వరకు ప్రతీ ఒక్కరికి టీకాలు వేస్తామన్నారు. వైద్యాధికారిణి సమత, వైద్యసిబ్బంది దయానంద్, రవి పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని అన్ని గ్రామాల్లో తట్టు, రూబెల్లా టీకాలను వేయించుకోవాలని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారంచేశారు. ఒక ఇంజక్షన్ రెండు వ్యాధుల నిర్మూలన అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ప్రతి చిన్నారికి ఈ టీకాలను వేయించాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్ని: తట్టు, రుబెల్లా వ్యాధి నివారణ వ్యాక్సిన్ చిన్నారులకు తప్పనిసరి వేయించాలని తహసీల్దార్ హరిబాబు సూచించారు. స్థానికంగా బుధవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ వర్ని ఆధ్వర్యంలో రుబెల్లా, తట్టు వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొమ్మిది నెలల నుంచి పదిహేనేళ్లలోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. తహసీల్దార్ హరిబాబు, సీసీడీ మేనేజర్ ఠాగూర్, లయన్స్ అధ్యక్షుడు కనకరెడ్డి, మధుగౌడ్, జాస్తి శివనాగేశ్వర్‌రావు, భారత్‌గ్యాస్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని జలాల్‌పూర్‌లో విద్య, వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రుబెల్లాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ టీకాలను తప్పనిసరి వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శాంతకుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నేటినుంచి వేదధర్మ ప్రచార సప్తాహ

బోధన్ టౌన్: స్థానిక ఆర్యసమాజ్ దయానంద గోశాలలో గురువారం శ్రావణి ఉపాకర్మ వేదధర్మ ప్రచార సప్తాహ నిర్వహిస్తున్నట్లు సమాజ్ అధ్యక్షుడు ప్రదీప్‌గుప్త తెలిపారు. శనివారం వరకు బృహద్యజ్ఞం, యజుర్వేద పారాయణం, ప్రవచనాలు కొనసాగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

'గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి'

కోటగిరి: గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ బషీర్‌అహ్మద్ అన్నారు. మండలంలోని పొతంగల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం శాంతికమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గణేష్ మండపాలను ఏర్పాటుచేసేవారు తప్పనిసరి అనుమతి తీసుకోవాలన్నారు. డీజేల ఏర్పాటుకు అనుమతి లేదన్నారు. ఎవరైనా మండపాల వద్ద డీజేలను ఏర్పాటుచేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాలు సజావుగా ముగిసే వరకు ప్రతీఒక్కరు సహకరించాలని కోరారు. ఏఎస్‌ఐలు ఫర్వేజ్, హన్మాండ్లు, మీరావళి, నాయకులు గంట్ల విఠల్, కాశగౌడ్, శాంతేశ్వర్‌పటేల్ పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డుల తనిఖీ

ఎడపల్లి: మండలంలోని ఠాణాకలాన్ గ్రామ రెవెన్యూ రికార్డులను బుధవారం తహసీల్దార్ లత తనిఖీ చేశారు. రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని భూములకు సంబంధించి 2.49 లక్షల భూమిశిస్తు బకాయిలను వెంటనే వసూలుచేసి, లక్ష్యాన్ని పూర్తిచేయాలని వీఆర్వో పూల్‌సింగ్‌ను ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణకు గ్రామస్థులు, రైతులు సహకరించాలని కోరారు.

'పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి'

బోధన్: వినాయక చవితి, బక్రీద్, దసరా పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటుచేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుల, మతాలకు అతీతంగా పండుగులు జరుపుకోవాలని సూచించారు. సీఐ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ, శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని వర్గాలవారు కలిసి మెలసి పండుగలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ గోవింద్, ఇరువర్గాల పెద్దలు పాల్గొన్నారు.

సీసీ మురుగు కాలువ నిర్మాణ పనుల ప్రారంభం

రెంజల్: స్థానికంఆ 14వ ఆర్థిక సంఘం నిధులు ఆరు లక్షలతో పలు వార్డుల్లో సీసీ మురుగు కాలువల నిర్మాణం పనులను చేపడుతున్నట్లు సర్పంచ్ చందూరు సవిత తెలిపారు. బుధవారం ఈ పనులను ఆమె ప్రారంభించారు. పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని సూచించారు. నలభయ్యేళ్ల కిందట నిర్మించిన మురుగు కాలువలు శిథిలావస్థకు చేరడంతో నిర్మాణ పనులను చేపడుతున్నామన్నారు. గ్రామపెద్దలు నర్సయ్య, సంజు, లక్ష్మీనారాయణ, మంగళి నారాయణ, అగ్గు నారాయణ, షబీర్, ఎల్‌ఐసీ సాయిలు పాల్గొన్నారు.

పరిశోధనలపై విద్యార్థులకు అవగాహన

ఎడపల్లి: అంతరిక్షంలో పరిశోధనలు, ఉపగ్రహాల పనితీరుపై బుధవారం ఇస్రో శాస్త్రవేత్త విజయ్‌కిషోర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏఆర్‌పీ క్యాంపునకు చెందిన ఇస్రోలో పనిచేస్తున్న శాస్త్రవేత్త విజయ్‌కిషోర్ స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. శాటిలైట్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలు, ప్రయోజనాలు, ఉపగ్రహాలపై పరిశోధనలు, ప్రయోజనాలు, నేడు సమాజంలో ఇస్రో అందిస్తున్న సేవలు, నూతన పరిశోధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయ్‌కిషోర్‌ను హెచ్‌ఎం సాయిలు ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ హెచ్‌ఎం విజయానందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోధన్ రూరల్ సీఐగా గోవర్ధన్‌గిరి

బోధన్: బోధన్ రూరల్ సీఐగా గోవర్ధన్‌గిరి బదిలీపై రానున్నారు. ఇక్కడ సీఐగా పనిచేసిన శ్రీనివాసులు అవినీతి ఆరోపణలపై సస్పెన్షన్‌కు గురికావడంతో ఆయన స్థానంలో గోవర్ధన్‌గిరి నియమితులయ్యారు. రెండురోజుల్లో ఈయన బాధ్యతలు చేపట్టనున్నారు. అలాగే బోధన్ రూరల్ ఎస్‌ఐగా చామంతుల టాటాబాబు బదిలీపై రానున్నారు. ప్రస్తుతం రూరల్ ఎస్‌ఐగా పనిచేస్తున్న ప్రభాకర్‌కు రెంజల్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో నిజామాబాద్ ట్రాఫిక్‌లో ఉన్న టాటాబాబును నియమించారు.

'పోస్టల్ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలుచేయాలి'



సమ్మె నిర్వహిస్తున్న పోస్టల్ సిబ్బంది

బోధన్ రూరల్: పోస్టల్ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను కేంద్రప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సిబ్బంది కోరారు. స్థానిక పోస్టాఫీసు వద్ద బుధవారం పోస్టల్ సిబ్బంది ఆలిండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోస్టల్ నిజామాబాద్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ రహమత్ హుస్సేన్, మహిళా అధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ, ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ పేకమిటీ రిపోర్టును వెంటనే అమలుచేయాలన్నారు. ఎనిమిది గంటల పని కల్పించి, సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలన్నారు. క్యాట్ ఢిల్లీ, క్యాట్ మద్రాసు బెంచ్ తీర్పులకు అనుగుణంగా జీడీఎస్‌లకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యేవరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది జ్యోతి, వందన, మేరి, సాగరిక, అక్తరొద్దీన్, సంజీవ్‌కుమార్, షబ్బీర్ అలీ, మొసిన్, శంకర్, సాదీక్‌పాషా, గంగాధర్ పటేల్, ఇస్మాయిల్, యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

21న చలో డీఎస్ఈ

వర్ని: ఉపాధ్యాయుల డిమాండ్ల సాధన కోరుతూ ఈ నెల 21న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చలో డీఎస్ఈ తలపెట్టినట్లు సంఘం అసోసియేట్ జిల్లా అధ్యక్షుడు నీరడి సాయిలు తెలిపారు. స్థానికంగా బుధవారం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ సమావేశాన్ని నిర్వహించారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి జీపీఎఫ్‌ను పునరుద్ధరించాలన్నారు. జీవో నెంబర్ 342ను పునరుద్ధరించాలని, మెమో నెంబర్ 26559ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు ఎన్.అబ్బయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్.జీవన్, హన్మాండ్లు, ఎం.సాయిలు, రాంచందర్, గంగాధర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ కూరగాయల ధరలు (హోల్‌సేల్)

టమాట	రూ. 25	మునిగెకాయ	రూ. 25	పుదీన	రూ. 20
బెండకాయ	రూ. 13	వంకాయ	రూ. 20	క్యాప్సికం	రూ. 15
బీరకాయ	రూ. 20	పాలకూర	రూ. 10	గాజరుగడ్డ	రూ. 30
దొండకాయ	రూ. 13	మెంతికూర	రూ. 25	పచ్చిమిర్చి	రూ. 20
కాకరకాయ	రూ.13	కొత్తిమీర	రూ. 13	నిమ్మకాయ	రూ. 01
				దోసకాయ	రూ. 07

అపరిశుభ్రంగా నిజాం కాలనీ

జర దేఖో..



అస్తవ్యస్తంగా తయారైన మురుగు కాలువ, రహదారి



ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు




ఖాళీ స్థలంలో నిలిచిన మురుగునీరు

- మురికిగా మారిన పరిసరాలు
- పట్టించుకోని అధికారులు
- వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు

ఖిల్లా: నగరంలోని 39వ డివిజన్ పరిధిలోని నిజాంకాలనీ.. అక్కడ అంతా అపరిశుభ్రమే.. కాలనీలో ఎటు చూసినా మురికి కూపాలే దర్శనమిస్తున్నాయి. కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు కాలువలు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని 39వ డివిజన్ పరిధిలోని నిజాంకాలనీలో సుమారు 2వేలకు పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. నగరానికి చెందిన పలువురు కొత్తగా ఏర్పడ్డ ఈ కాలనీలో ఇళ్లు నిర్మించుకున్నారు. కానీ వసతులు అంతంత మాత్రమే ఉండటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందుల్లో జీవనం సాగిస్తు న్నారు. చాలా చోట్ల రోడ్లు లేవు. కొన్ని చోట్ల రోడ్లు ఉన్నా వాటికి డ్రైనేజీలు లేవు. దీంతో మురికినీరు ఖాళీ ప్రదేశాల్లో నిలువ ఉంటున్నాయి. నిలువ ఉన్న నీటిలో దోమలు చేరుతున్నాయి. దోమల వల్ల వివిధ వ్యాధులు సంక్రమించే అవకాశాలున్నట్లు కాలనీవాసులు పేర్కొంటున్నారు. నగర పాలక సంస్థ సిబ్బంది మురుగు కాలువలను శుభ్రం చేయడానికి ఎప్పుడోకాని రారని కాలనీవాసులు తెలిపారు. ప్రస్తుతం వర్షకాలం ఉన్నందున వర్షం నీరు సైతం మురికి కాలువల్లో నిలువ ఉంటున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా కొన్నిచోట్ల విద్యుత్ తీగలు ప్రమాద కరంగా మారాయి. వర్షానికి ఎప్పుడు తెగిపడతాయోనని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలనీలో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

డివిజన్‌లో 70 శాతం అభివృద్ధి..



39వ డివిజన్ పరిధి చాలా పెద్దది. ఈ డివిజన్‌లో మూడేళ్లలో దాదాపు 70 శాతం అభివృద్ధి జరిగింది. గతంలో లేని విధంగా అభివృద్ధి చేశాం. రూ.47 లక్షలతో అర్సపల్లిలో బీటీ రోడ్డు వేశాం. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా 25లక్షలతో నిజాం కాలనీలో సీసీ రోడ్లు వేశాం. ఎన్‌ఆర్‌బీ కాలనీ నుంచి జయ లక్ష్మీ థియేటర్ వరకు సుమారు 81లక్షలతో బీటీ రోడ్డు, 3 పెద్ద కల్వర్టులు నిర్మించడం జరుగుతుంది. అందుకోసం ప్రతిపాదనలు చేశాం. రూ.46 లక్షలతో భగత్‌కాలనీ, నిజాం కాలనీలో మూడు పనులకు ప్రతిపాదనలు చేశాం.

- కార్పొరేటర్ షేక్ అజీమొద్దీన్

బోధన్ ఎస్‌టీఐని సస్పెండ్ చేయాలి

- ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి సంజీవ్

సుభాష్‌నగర్: ఆర్టీసీ బోధన్ డిపోలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి సంజీవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికులను తీవ్రంగా వేదిస్తూ డ్యూటీలు చేసిన గైర్హాజరు వేస్తూ ఆర్థికంగా నష్టపరుస్తున్నాడని తెలిపారు. నచ్చిన వారికి సెలవులను ఇస్తూ నచ్చని వారికి విధులు కేటాయిస్తూ వేధిస్తున్నాడన్నారు. ఒక కార్మికురాలు డ్యూటీ విషయమై అడిగితే ఆ కార్మికురాలిని బస్టాండ్‌లోనే ప్రయాణికుల ముందే దూషించాడని తెలిపారు. పలు కార్మిక సంఘాలు ఎస్‌టీఐ ప్రవర్తన బాగాలేదని అధికారుల కు తెలియజేసిన ఫలితం శూన్యమన్నారు. అనుచిత వైఖరి ప్రదర్శిస్తున్న ఎస్‌టీఐపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

సమాచారం

ఆర్టీసీ విచారణ కేంద్రం

నిజామాబాద్	08462 - 220011
నిజామాబాద్	99592 26022
కామారెడ్డి	08468 - 220281
ఆర్మూర్	73828 43238

19న మెగా జాబ్‌మేళా



మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

పెద్దబజార్: నగరంలోని హరిచరణ్ పాఠశాలలో ఈనెల 19న మెగా జాబ్ రుణమేళాను నిర్వహిస్తున్నట్లు జాతీయ బీజేపీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా కేంద్ర కార్మిక ఉపాధి శాఖ సహాయ మంత్రి బండారు దత్తాత్రేయ హాజరవుతారని అన్నారు. బుధవారం నగరంలోని ప్రగతినగర్‌లోగల బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్‌డీఏ ప్ర భుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్రమోదీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా దేశంలో ముద్ర స్కీంను ప్రవేశ పెట్టిన 7కోట్ల మంది నిరుద్యోగులకు రుణాలను అందించారని అన్నారు. ఈ ముద్ర స్కీం ద్వారా నిజామాబాద్ జిల్లాలో మెగా జాబ్‌మేళా రుణమేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు దరఖాస్తులను నమోదు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను చేసుకోవచ్చున్నారు. ఈ జాబ్‌మేళాలో 60 కంపెనీలు, 5 జాతీయ బ్యాంకులు సైతం రుణం ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయన్నారు. ఎస్సెస్సీ నుంచి పీజీ చదివిన నిరుద్యోగులు ఈ జాబ్‌మేళాకు అర్హులన్నారు.

మోదీ చేసే అభివృద్ధికి యువత ఆకర్షితులవుతున్నారు..

ప్రధాని నరేంద్రమోదీ చేసే అభివృద్ధి పనులను యువత ఆకిర్షతులవుతున్నారని అందులో భాగంగానే కాంగ్రెస్, టీడీపీలకు చెందిన యువత బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. రాజ్యసభ సభ్యులు డీఎస్ కుమారులు బీజేపీలోకి వస్తున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం తెలిపారు.

ప్రిన్సిపాల్‌పై దాడి అమానుషం

నిజామాబాద్ అర్బన్: ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు సందర్భంగా ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యకినొద్దీన్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘా లు డిమాండ్ చేశాయి. బుధవారం నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో వివిద విద్యార్థి సంఘాలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవా లని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పెద్దిసూరి, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సరిత, రాష్ట్ర నాయకులు అన్వేష్ పాల్గొన్నారు.

దాడితో ఏబీవీపీకి సంబంధం లేదు

ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌పై జరిగిన దాడికి ఏబీవీపీకి ఎలాంటి సంబధం లేదని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాకేష్ ఒక ప్రక టనలో తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ పాదరక్షలు ధరించి జాతీయ జెండా ఎగవేసినందుకు ఆ గ్రామంలోని కొంత మంది యువకులు ప్రిన్సిపాల్‌పై దాడి చేస్తే దానిని ఏబీవీపీ చేసిందంటూ కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇలాంటి ఆరోపణలు మానుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

డీఐఈవోకు వినతి

ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ యకీనొద్దీన్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ప్రిన్సిపాల్, లెక్చరర్స్ సంఘం ప్రతినిధులు డీఐఈవో ఒడ్డెన్నకు వినతిపత్రం అందజేశారు.

'దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి'

పెద్దబజార్: ఆగస్టు 15 రోజున స్వాతంత్ర్య దినోత్సవం వేడు కలు సందర్భంగా ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ యకినొద్దీన్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జాకిర్ హుస్సేన్ అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ షూ ధరించి జాతీయ జెండా ఎగుర వేశాడన్న కారణంగా ఆ గ్రామ యువకులు ప్రిన్సిపాల్‌ను బలవంతంగా బయటకు లాక్కొచ్చి దౌర్జన్యం చేశారన్నారు. వారిపై కటిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెంటన్న, రంజిత్, షేక్‌రౌఫ్, షేక్ మసీద్ పాల్గొన్నారు.

ఏటీఎస్ శ్రీనివాస్‌కు సన్మానం

నిజామాబాద్ అర్బన్: జాతీయ స్థాయి బాడ్మింటన్ పోటీలలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్న జిల్లా వాసి ఏటీఎస్ శ్రీనివాస్‌ను బుధవారం ఆఫీసర్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల మెదక్‌లో రాష్ట్ర బాడ్మింటన్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీనివాస్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. ఈ నెలలో గుజ రాత్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రానికి శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహించను న్నారు. ఆఫీసర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బాబన్న, ఉపాధ్యక్షుడు డాక్టర్ నారాయణ, సంయుక్త కార్యదర్శి రాంరెడ్డి, కోశాధికారి స్వామినాయక్‌లతో పాటు ఆఫీసర్స్ క్లబ్ కార్యవర్గం శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో నిలిపిన శ్రీనివాస్ జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు.



ఏటీఎస్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న రమేష్‌బాబు

'జీడీఎస్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలి'

పెద్దబజార్: పోస్టల్ జీడీఎస్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా పార్ట్‌టైం పేరుతో శ్రమ దోపిడీ చేస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు విమర్శించారు. బుధవారం నగరంలోని అజాం రోడ్‌లో గల హెడ్ పోస్టు ఆఫీసు ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు హాజరై ఆయన మాట్లాడుతూ పోస్టల్ జీడీఎస్ కార్మికులకు మద్దతు పలికారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఉన్న హక్కులను కాలరాస్తున్నాయని కార్మిక చట్టాలను మారుస్తూ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు ఐక్యంగా పోరాడాలని ప్రభుత్వం పట్టులకు పోకుండా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పోస్టల్ జీడీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.